వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
ఆదివారం 4 ,సెప్టెంబర్ 2022 16 పేజీలు

## నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



16వ పేజీలో...

# అడవిలో అలజడి



2లో..

**పోలీసు బలగాలతో జల్లెడ**

**భయాందోళనలో ప్రజలు**

**ప్రజలు నక్సల్స్‌కు ఆశ్రయం ఇవ్వొద్దు : పోలీసులు**

**ఒకవైపు హెచ్చరికలు మరోవైపు అడవులలో గాలింపు చర్యలు**

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

అడవిలో మావోయిస్టుల కదలికతో మళ్లీ అలజడి మొదలైంది. దీంతో పోలీసులు అడవిని జల్లెడ పడుతున్నారు. ఉత్తర తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు కొనసాగుతుండడంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టుల కట్టడి కోసం పోలీసు బలగాలను భారీగానే దింపారు. నిరంతరం కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ప్రాంతలో తిరిగే నక్సల్స్ నేతల ఫొటోలతో కూడిన పోస్టర్లను విడుదల చేశారు. మావోయిస్టుల ఆచూకీ తెలిపిన వారికి లక్షల్లో నజరానాను కూడా ప్రకటించి గ్రామాలలో పోస్టర్లను అంటించారు.

## 5న రాష్ట్రవ్యాప్తంగా అన్నిచెరువులలో చేపపిల్లల విడుదల చేస్తాం

### వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువులలో చేపపిల్లల విడుదల చేయనున్నట్లు రాష్ట్ర మత్స్యశాఖ పర్యాటక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ ఆధర్‌సిన్హా, మత్స్యశాఖ కమిషనర్ లచ్చిరాం, భూక్య ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రిపాల్గొని మత్స్యశాఖ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. 16వ పేజీలో..

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

### దైవదర్శనానికి వెళ్తూ మానకొండూరు వద్ద ఘటన

### కారులో ఉన్న వారిలో భార్యభర్తలిద్దరు మృతి



3వ పేజీలో...

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..





16వ పేజీలో...

## రిజర్వాయర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో రేపు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్‌లచే రిజర్వాయర్‌లో చేపపిల్లల విడుదల అదేవిధంగా పల్లగుట్టక్రాస్ వద్ద చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడును.

# అడవిలో అలజడి!



(మొదటి పేజీ తరువాయి..)

ఇదే సమయంలో నక్సల్స్‌కు అనుకూలంగా ఉన్నారనే అనుమానాలు, అదే విధంగా సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన పల్లెల్లోని గిరిజనులతో నేరుగా పోలీస్ అధికారే గ్రామప్రజలతో మాట్లాడారు. ప్రజలు నక్సల్స్‌కు ఆశ్రయం ఇవ్వవద్దని, ఎవరైనా వస్తే వెంటనే సమాచారం ఇచ్చి గ్రామాలలో ప్రశాంతత ఉండేవిధంగా చూడాలని ఎవరైనా భిన్నంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఒకవైపు హెచ్చరికలు మరోవైపు అడవులలో గాలింపును ఉధృతం చేశారు. ప్రధానంగా నక్సల్స్ ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించి తెలంగాణాలో పార్టీని తిరిగి విస్తరింప చెయ్యడం కోసం చేస్తున్న ప్రయత్నాలకు పోలీసులు అడుకట్టవేస్తున్నప్పటికీ ఇటీవల మావోయిస్టులు అమరుల వారోత్సవాలను ములుగు జిల్లాలో జరపడం అది అలస్యంగా పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో హుటాహుటిన బలగాలతో పోయి నక్సల్స్ స్థావరాలవద్దకు పోయి చూడగా టెంట్లు వంట సామాగ్రి ఇతర వస్తువులు లభ్యం కావడం తృటిలో నక్సల్స్ తప్పించుకోవడం పోలీసులను కంగుతినిపించింది. వారం క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్‌ఇన్‌పార్మర్ పేరుతో ఉపసర్పంచ్‌ను కాల్చిచంపిన విషయం విధితమే. నిరంతరం అడవులను జల్లెడపడుతున్నప్పటికీ ఇదే అడవుల్లో నక్సల్స్ తమ ఉనికిని చాటుకోవడం చూస్తుంటే ఉత్తరతెలంగాణాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మరల తమ కార్యకాపాలు కొనసాటించేఅవకాశాలే ఉన్నాయనే అబిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. అయితే మహబూబాబాద్ జిల్లా రెండు జిల్లాలు అంటే ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దులో ఉండటంతో ఈ రెండు జిల్లాలలోకార్యకలాపాలు కొనసాగిస్తున్న నక్సల్స్ మానుకోట అడవులోకి కూడా ప్రవేశించే అవకాశం ఉండటంతో మహబూబాబాద్ పోలీసులుముందస్తుగానే అప్రమత్తమై ఈ ప్రాంతానికి రాకుండా ముందుగానే అడ్డుకట్టవెయ్యడం కోసం క్యూబింగ్ కొనసాగిస్తూ నక్సల్స్ కోసం వేటను ప్రారంబించారు. ఇదే సమయంలో జిల్లాఎస్‌పి నేరుగా గిరిజన గ్రామాలకు వెళ్లి ఊరిలోని కూడలి వద్దకు అందరిని పిలిచి నక్సల్స్‌కు సహకరించవద్దని చెబుతున్నారు. గంగారం కొత్తగూడ మండలంలోని గిరిజన గ్రామాలప్రజలతో ఎస్‌పి మాట్లాడారు. ఇదే సమయంలో తెలంగాణరాష్ట్రకార్యదర్శిగా ఉండి కరోనాతో మృతి చెందిన హరిభూషన్‌ది కూడా ఇదే జిల్లాకావడం గతంలో మద్దతుదారులు ఉండటం కొందరికి పోలీసులు అరెస్టుచేసినివిషయం విదితమే. ఇంకా దొరోరి తిమ్మాపురం అడవుల్లో గతంలో బారి డంపును పట్టుకోవడం సానుభూతిపరులనుఅరెస్టుచెయ్యడం జరిగింది. గంగారం బయ్యారం కొత్తగూడ అడవులుకూడాదట్టంగా ఉండటమే గాక నక్సల్స్ స్థావారాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయని బావించిన పోలీసులు అప్రాంతంను కూడా జల్లెడపడుతున్నారు. మహబూబాబాద్ ప్రాంతంలోని అడవుల్లో మావోలు దలదాచుకునే అవకాశం ఇవ్వకుండా ముందస్తుగానే కట్టడి చెయ్యడం కోసం విస్తృత గాలింపును ముమ్మరం చేశారు. ఇప్పటికే జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్ కొత్తగూడెం గంగారం పోలీసుస్టేషన్ పరిదిలో రెండు రోజులక్రితం ఈ ప్రాంతంలో తిరిగే నక్సల్స్ పోటోలను విడుదలచేసి వారికి ఎవ్వరూ అశ్రయం ఇవ్వవద్దని చెప్పిన విషయంవిదితమే.

అచూకి చెబితే లక్షల బహుమతులుఅని ఒకవైపు ప్రచారం చేస్తున్న పోలీసులు మరోవైపు అసలు నక్సల్స్‌కుఅడ్డుకట్టవెయ్యడం కోసం పోలీసుబలగాను దింపి అడవులను జల్లెడపడుతున్నారు. ఇదే సమయంలో ఎప్పుడు ఏమిజరుతుందో అనే భయాందోళనలో గిరిజన పల్లెలు ఉన్నాయి.

# నిరుపయోగంగా ఉన్న పరికరాల వివరాల నివేదిక పంపాలి

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు



భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :

ఏటిడిఓ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో నిరుపయోగం ఉన్న ఆరో ప్లాంట్స్, కరెంటు సంబంధించినవి, అలాగే శానిటేషన్, మంచినీటి సౌకర్యం విద్యార్థుల రక్షణ కొరకు మస్కిటో కాయిల్‌కు సంబంధించిన మిషన్స్ ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత ఏటిడీఓలకు ఆదేశించారు. శనివారం నాడు తన చాంబర్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏటిడిఓలతో పాఠశాలల పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఆర్వోప్లాంట్ రిపేర్‌లో ఉంటే వెంటనే రిపేరు చేయించి, పిల్లలకు మంచినీళ్లు అందేలా చూడాలని, అలాగే మిషన్ భగీరథకి సంబంధించిన నీటి సరఫరా పాఠశాలకు వచ్చేలా చూసి దానికి సంబంధించిన పిల్లల సంఖ్యను బట్టి పంపు ఏర్పాటు, అక్కడ మడుగు రాకుండా చూడాలని, అలాగే పాఠశాలల్లో విద్యార్థులు టాయిలెట్స్ సరిగా ఉపమోగించుకునేలా హెచ్‌ఎంలు బాధ్యత వహించాలని, బాలికల పాఠశాలలో తప్పనిసరిగా డస్ట్ బిన్స్ అందుబాటులో ఉంచాలని, పిల్లలు సానిటరీ ఫ్యాట్స్ డస్ట్‌బిన్‌లో వేసే విధంగా సంబంధిత మహిళా టీచర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అలాగే కిటికీల దగ్గర మస్కిటో మిషన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వోప్లాంట్ రిపేరు, సీసీ కెమెరాలు రిపేరు, బయోమెట్రిక్ సంబంధించినవి రిపేర్లు పూర్తిస్థాయిలో రిపేర్ అయ్యే విధంగా చూడాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీకి ఆదేశించారు. పిఎంహెచ్ హాస్టళ్లకు, ఆశ్రమ పాఠశాలకు అదనంగా బయోమెట్రిక్స్ ఉంటే ఏటిడిఓ వారిగా రిపేరు చేసే వారిని గుర్తించి రిపేర్ చేయించాలని, అలాగే స్టీమ్ కుక్కర్లో రిపేరు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సోమవారం నాటికి నాకు అందజేస్తే వాటిని కూడా రిపేర్ చేయించడానికి కృషి చేస్తానని అన్నారు. సోమవారం నుండి ప్రతి ఆశ్రమ పాఠశాలలో స్వచ్ఛ ఆశ్రమ కార్యక్రమం నిర్వహించే విధంగా సంబంధిత ఏటిడివోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ప్రతిరోజు వారి పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని టాయిలెట్స్, గ్రౌండ్, స్కూలు, డార్మెటరీ, క్లాస్ రూమ్స్, బాత్రూములు, ఫెన్సింగ్, తరగతి గదిలోని ఫ్లోర్, పాఠశాలల్లోని ఫ్యాన్లు, కరెంటు ఇతర కార్యక్రమాలు ఉపాధ్యాయులు, పిల్ల చేత శ్రమదాన రూపంలో చేయాలని, వాటర్ ట్యాంక్, ల్యాబ్, స్టోర్, కిచెన్ షెడ్లు, పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లకు సున్నం వేయించాలని, నీరు నిల్వ ఉన్న దగ్గర దోమల ప్రబల కుండ లార్వా చల్లించాలని, అవసరమైతే పిల్లల తల్లిదండ్రులను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఖమ్మం డిటిడివో కృష్ణ నాయక్, ఏసీఎంవో రమణయ్య, ఖమ్మం ఎసిఎంఓ రాములు, ఏటిడివోలు నరసింహారావు, చంద్రమోహన్, రూపా దేవి, తిరుమలరావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సంకటహర వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదాన కార్యక్రమం

పోచమ్మమైదానం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని గోవిందరాజు స్వామి దేవస్థాన ప్రాంత పరిధిలోని శ్రీ సంకటహర వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత 20 సంవత్సరాలుగా కీర్తిశేషులు వరయోగుల రఘురామయ్య వారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఆలయ అర్చకులు వరయోగుల క్రాంతి కుమార్, ప్రధాన అర్చకులు వరయోగలు శ్రీణివాస స్వామి, క్రాంతి కుమార్ తండ్రి ప్రతిష్ట చేసిన సంకటహర వినాయక ఆలయంలో ప్రతి సంవత్సరం ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఏర్పాటు చేసిన సంకటహర వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ చింతాలకు అనిల్‌కుమార్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల



సునీల్‌కుమార్, కూరగాయల మార్కెట్ అధ్యక్షులు జారతి శ్రీనివాస్, కల్ నాయక్, రెడ్డిపల్లి పరమేశ్వర్, భీమ్ వీరితో పాటు సుమారు 1000మంది భక్తులు మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సకాలంలో వైద్యం అందక నిండు గర్భిణీ మృతి

**-తల్లి, బిడ్డ మృతికి ఏరియా ఆసుపత్రి వైద్యులే కారణం అంటున్న మృతురాలి కుటుంబసభ్యులు**

**-దీర్ఘకాలిక వ్యాధితో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ ఆరోగ్యపరిస్థితిని ముందే హెచ్చరించామంటున్న వైద్యులు**

**-రెండు నిండు ప్రాణాలు కోల్పోవడానికి వైద్యనిపుణుల కొరతే కారణమా ...?**

భద్రాచలం, ప్రభాతవార్త ::

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఒక ప్రైవేటు వైద్యశాల నందు నిండు గర్భిణీ పురిటి నొప్పులతో ఆసుపత్రికి రాగా చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి ముందుగా గర్భంలోని శిశువు, కొంత సమయం వ్యవధిలో తల్లి ప్రాణాలు విడిచిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. శుక్రవారం ఉదయం సుమారు 10.45 నిమిషాలకు భద్రాచలంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన నగటి రాధామణి (22)ని వెంకటేష్ అనే వ్యక్తి తన భార్య పురిటి నొప్పులతో బాధపడుతుందని, భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. రాధామణిని పరిశీలించిన వైద్యులు ఈమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తక్షణమే కొత్తగూడెం లేదా ఖమ్మం ఏరియా ఆసుపత్రులకు తరలించమని సూచించారు. అయితే మధ్యాహ్నం సమయం వరకు కుటుంబసభ్యులు రాధామణిని ఏరియా ఆసుపత్రికిలోనే ఉంచి వారినే వైద్యం చేయమని ప్రాధేయపడ్డారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో తల్లి, బిడ్డలకు ప్రాణాపాయం ఉంది. తక్షణమే ఇక్కడి నుండి తీసుకెళ్ళామని వైద్యులు ఒత్తిడి తేవడంతో, సాయంత్రం 4 గంటలకు భద్రాచలంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. రాధామణి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబసభ్యులకు ముందుగానే తెలియజేసి వారి అనుమతితో శాస్త్ర చికిత్స ప్రారంభించి ప్రసవం చేశారు. తల్లిగర్భంలోనే శిశువు మరణించడంతో ప్రసవం అనంతరం మరణించిన శిశువును కుటుంబసభ్యులకు వైద్యులు అందించారు. కనీసం తల్లి అయినా ప్రాణాలతో దక్కితే చాలు అని కుటుంబసభ్యులు కొండంత ఆశతోఎదురుచూస్తున్న వారికి అధిక రక్తస్రావం జరగడం వలన తల్లి రాధామణి కూడా మరణించినట్లు వైద్యులు తెలియజేయడంతో మృతురాలి బంధువులకు ఆవేశం కట్టలు తెంచుకుంది. తల్లిబిడ్డల చావుకు ఏరియా ఆసుపత్రి వైద్యులే కారణమని సరైన సమయంలో వైద్యం చేయకపోవడం వల్లనే ఇరువురుని కోల్పోయామని ఆవేదనతో మృతదేహాలతో ఏరియా ఆసుపత్రి వద్దకు వచ్చి ఆసుపత్రి వద్ద ఉంచి శుక్రవారం అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న సీ.ఐ నాగరాజురెడ్డి, సూపరింటెండెంట్ రామకృష్ణ మృతుల బంధువులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేశారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం ఉదయం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు మృతదేహాలను అప్పజెప్పారు. ఆది నుండి ఏరియా ఆసుపత్రిలో ఇటువంటి అనేక సంఘటనలు చోటుచేసుకోవడంతో భద్రాచలంలోని ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు ఏరియా ఆసుపత్రి వైద్యుల పనితీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నిత్యం ఏదోక అవాంఛనీయ సంఘటన ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకోవడం గమనార్హం.

ఈ అవాంఛనీయ ఘటనపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ముదిగొండ రామకృష్ణను ప్రభాతవార్త వివరణ కోరగా ... శుక్రవారం ఉదయం సుమారు 10.45 నిమిషాలకు రాధామణి అనే గర్భిణీ స్త్రీ ప్రసవం కొరకు తన భార్య అని చెప్పబడే వెంకటేష్ సమక్షంలో ఆసుపత్రిలో చేరిందని, ఈమె పరిశీలించిన వైద్యులు దీర్ఘకాలిక వ్యాధి అయిన సికిల్‌సెల్‌ఎనిమియా వ్యాధిగ్రస్తురాలు అని, ఈమెకు ప్రసవం కష్టతరంతో కుడుకున్నదని, ఈ ఏరియా ఆసుపత్రి నందు రాధామణి ప్రసవానికి అవసరం అయిన వైద్యనిపుణులు ఫిజిషియన్ లేరని, అదేవిధంగా గైనకాలజిస్ట్ కూడా అందుబాటులో లేరని, ఈమెను తక్షణమే కొత్తగూడెంలోని మాతా శిశు ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించామని తెలియజేశారు. ఆలస్యం చేసే కొద్ది తల్లిబిడ్డల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని కుటుంబసభ్యులకు ముందే తెలియజేసినా వారే తాత్సారం చేస్తూ సమయాన్ని వృధా చేస్తూంటే నేను కుటుంబసభ్యులతో స్వయంగా మాట్లాడి పరిస్థితిని వివరించానని తెలియజేశారు. వైద్యపరీక్షల అనంతరం మధ్యాహ్నం సుమారు 12.30 నిమిషాలకు కొత్తగూడెం ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించిన సాయంత్రం 4 గంటల వరకు కాలం వెల్లదీసి సుమారు 4.10 నిమిషాల సమయంలో భద్రాచలంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తీసుకుని వెళ్ళి ప్రసవం చేయించారని, అప్పటికే పరిస్థితి విషమించడంతో తల్లిబిడ్డలు ఇరువురు మరణించారని తెలిపారు. కుటుంబసభ్యుల నిర్లక్ష్యాన్ని ఏరియా ఆసుపత్రి వైద్యులపై రుద్దడం సబబు కాదని ఏరియా ఆసుపత్రి వద్ద ఆందోళన చెయ్యవద్దని, మిగిలిన పేషెంట్‌లకు ఇబ్బందిగా కలుగుతుందని, ఎంత చెప్పినా కుటుంబసభ్యులు వినకపోవడంతో స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలియజేశారు.

## 35క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

*కొడకండ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:*

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను పట్టుకుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ కొమురెల్లి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని ఏడునూతుల గ్రామంలో పక్కా సమాచారం మేరకు శనివారం ఉదయం ఏడునూతుల గ్రామంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా కాన్వాయ్‌గూడెం వెళ్లే దారిలో ఒక బొలేరో వాహనంలో పీడీఎస్ బియ్యంను లోడ్‌చేసి ఉండగా అందులోనుంచి వేరే లారీలోకి లోడ్ చేస్తుండగా లారీని, బొలేరో వాహనాన్ని సీజ్‌చేసినట్లు తెలిపారు. బొలేరో వాహనంలో 30క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉండగా, లారీలో ఐదుక్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు తెలిపారు. పీడీఎస్ బియ్యంను తరలిస్తున్న వారిలో వెలిశాలకు చెందిన దూపటి కార్తిక్, బొలెరో వాహనం డ్రైవర్, యజమాని వెలిశాలకు చెందిన చిలుకల ఆదర్శ్, లారీడ్రైవర్ అంకెళ్ల కృష్ణయ్య, ఏడునూతులకు చెందిన ఎలికట్టె సోమయ్య, హైదరాబాద్‌కు చెందిన లారీ యజమాని అయిత కృష్ణలపై కేసునమోదు చేసి వాహనాలను సీజ్‌చేసినట్లు తెలిపారు.

## ఘనంగా పోషకమాసం వారోత్సవాలు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*





అంగన్‌వాడి కేంద్రంలోని పోషణమాసం వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ ఆకుల సునిత ఆధ్వర్యంలో పోషకమాస వారోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో పలు ఆహారాలతో కూడిన సామాగ్రితో ముగ్గులాగా పేర్చి తల్లులకు, బాలలకు పోషకాహార లాభాలు, ఆరోగ్యాలు సంబందించిన అవగాహన కల్పించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, తృణ దాన్యాలు కూరగాయాలు, ప్రకృతిలో దొరికే పండ్లను ఆహారంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఇలాంటి పోషక ఆహారాలను తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు మహిళలు పాల్గొన్నారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

## ఎంఆర్‌పిఎస్ మాదిగ యువసేనా మండల అధ్యక్షుడిగా కిరణ్ ఎన్నిక

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



మాదిగ యువసేనా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ అధ్యక్షులు దళితరత్న నమిండ్ల చిన్నస్వామి, రాష్ట్ర కార్యదర్శి అరవెల్లి బాబు, నియోజకవర్గ ఇంచార్జి వడ్డూరి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పసూరి యాకుబ్, మండల అధ్యక్షుడు ఆకులపల్లి ఉప్పలయ్యాల ఆధ్వ ర్యంలో ఎన్నికలు చేపట్టారు. నూతన అధ్యక్షుడిగా చెన్నారావుపేట గ్రామశివారు నెంబర్ వన్ రాజీవ్‌నగర్ కాలనికి చెందిన జంగిలి కిరణ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ యూత్ సభ్యులందరిని ఏకం చేసి సంఘం అభివృద్ధికి పాటుపడుతామన్నారు. ముఖ్యంగా నేటి యువతరం హక్కుల సాధనకు తమవంతు కృషి చేస్తామన్నారు. కాగా తనపై నమ్మకంతో మండల యూత్ అధ్యక్షుడిగా నియమించడం పట్ల కిరణ్ సంతోషం వ్యక్తం చేసి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసూరి బాబు, గ్రామ అధ్యక్షుడు పైస సారంగం, పందిళ్ల రాజేందర్, నర్మెట్ట సాంబయ్య,మందుల సాగర్, కొనకటి రవి, రాజు, బారపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

ఇంటిముందు పెట్టి ఉంచిన ట్రాక్టర్ బ్యాటరీని దొంగిలించుకువెళ్లిన సంఘటన గూడూరులో శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని నెక్కొండ రోడ్డులో నివాసముంటున్న గడ్డల శ్రీనివాస్ తన ట్రాక్టర్‌ను ప్రతిరోజులాగే ఇంటిముందు పెట్టి పడుకున్నాడు. తెల్లవారి లేచి చూసే సరికి ట్రాక్టర్‌కు ఉన్న బ్యాటరీ చోరీకి గురైనట్లు గుర్తించాడు. కాగా ఈ చోరీ సంఘటనపై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఇంటి పక్కనే ఉన్న ఓ సిమెంటుషాపు వారి సిసి కెమెరా వైర్‌ను కట్ చేసి మరీ తన ట్రాక్టర్ బ్యాటరీని దొంగలు ఎత్తుకెళ్లారని ఆయన తెలిపారు. సిసి కెమెరా పని చేస్తే దొంగతనానికి పాల్పడింది ఎవరన్నది వెంటనే తెలిసేదని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

**-దైవదర్శనానికి వెళ్తూ మానకొండూరు వద్ద ఘటన**

**-కారులో ఉన్న వారిలో భార్యభర్తలిద్దరు మృతి**

*కాశిబుగ్గ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*





దైవ దర్శనానికి వెళ్తూ మార్గమధ్యలో రోడ్డు ప్రమాదానికి గురైన కారులో ఉన్న ఇద్దరు దంపతులు మృత్యువాత పడ్డారు .ప్రాథమిక సమాచారం ప్రకారం మృతులు వరంగల్‌లోని కాశిబుగ్గకు చెందిన మాధవి, సురేందర్‌గా ధృవీకరించారు. పోలీసుల కథనం ప్రకారం శనివారం దైవదర్శనం కోసం వరంగల్ నుంచి కారులో వేములవాడకు బయల్దేరారు. మార్గమధ్యలోని కరీంనగర్ జిఆల్ల మానకొండూరు మండలం ముంజంపల్లి వద్ద హైవే రోడ్డుపై లారీ ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్నకాశీబుగ్గ వాసుల్లో ఇద్దరు మరణించగా మరో ఇద్దరికి గాయాలయ్యారు. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న మరోఇద్దరు మేఘన, అశోక్ గాయపడా మృతి చెందిన దంపతుల్లో సురేందర్ ప్రమాదస్థలంలోనే చనిపోగా మాధవి ఆస్పత్రిని తరళిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ సమాచారం తెలియడంతో కాశిబుగ్గలో స్థానికంగా మృతుల కుటుంబాల్లో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలి

*నెక్కొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



వీఆర్‌ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు పరచాలని వీఆర్‌ఏల జిల్లా జెఎసి కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న వీఆర్‌ఏల సమ్మె 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల జెఏసి చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహేరా తదితర వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో స్నేహితుడి కుటుంబానికి పలువురు భరోసా కల్పించారు. గ్రామానికి చెంది మేరపాకుల చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇటీవలే రోడ్డు ప్రమాధానికి గురై గాయాల పాలయ్యాడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుక మద్దిరాజు సాయిరతన్ గోవా కర్ణాకటక సిపిసి డైరెక్టర్ కోలకోట అఖిల్ ముందుకు వచ్చారు. పదివేల ఆర్థిక సహాయం అందించి ప్రతి నెల వైద్య ఖర్చుల కోసం రూపాయలు 2500 ఇస్తానని వారికి భరోసా అందించారు. ఇలానే దాతలు ముందుకు వచ్చి బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు పేర్కొన్నారు. వీరి వెంట మాదూరి అఖిల్, హంస వినోద్, సాయికర్ణాకర్, పల్లె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మహత్య కేసులో ముగ్గురి అరెస్టు

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన గుగులోతు బాలు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనకు సంబంధించిన కేసులో పొనుగోడు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను శనివారం సాయం త్రం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. బాలు ఆత్మహత్యకు అతని భార్య వసంత, పొనుగోడు గ్రామానికి చెందిన బాదావత్ సోము, అతని కారు డ్రైవర్ గుగులోతు దేవేందర్‌లు కారణమంటూ మృతుడి తల్లి తార ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 2న కేసు నమోదు చేయడం జరిగిందని, శనివారం ఈ ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:



పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అజ్మీరా తండ గ్రామ పంచాయితీ పరిధిలోని ధారావత్ తండలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్యా అనూష (18) మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెక ండ్ ఇయర్ చదువుతుంది. ఈ క్రమంలోనే యువతి ఓ యువకునితో ప్రేమలో పడింది. ఈ ప్రేమ వ్యవహారం తల్లిదండ్రులకు తెలవడంతో ఆ యువతి మనస్థాపానికి గురై ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో ఉండడంతో తల్లిదండ్రులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## సుకన్య సమృద్ధి పథకంలో భాగస్వామ్యులు కావాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పది సంవత్సరాల లోపు వయసు గల అమ్మాయి కోసం తపాలా కార్యాలయంలో సుకన్య పథకం క్రింద ఖాతా ప్రారంభించి వారి భంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని స్థానిక పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్ తెలిపారు. ఈ పథకంలో చేరడానికి బాలికల వయసు పది సంవత్సరాల లోపు ఉండాలని ఖాత ప్రారంభించిన వారు రూపాయలు 250 నుంచి ఆపైన జమ చేసుకోవాలని ఖాతా ప్రారంభం నుంచి 15 సంవత్సరాలు కట్టుకోవాలన్నారు. ఆడపిల్లల వయస్సు 18 నుంచి 21 సంవత్సరాలు వచ్చే వరకు ఖాతా రద్దు చేసుకోవచ్చున్నారు. ఖాతా ప్రారంభించే తల్లిదండ్రులు బాలికల ఫోటో పుట్టిన తేది దృవీకరణ పత్రం ఆధార్‌కార్డు జిరాక్సులు తెచ్చుకోవాలని తెలిపారు.

పరకాల వార్త

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి

రాయపర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని తీర్మాలయపల్లి గ్రామానికి చెందిన నందనబోయిన యాకలక్ష్మికి సీఎం సహాయనిధి క్రింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును శనివారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జవెల్లి అనంత ప్రసాద్, మండల నాయకులు ముద్రబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ వాసపాక కుమార్,గ్రామ పార్టీ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలి

రాయపర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త




ప్రశాంత వాతావరణంలో గణపతి వేడుకలు నిర్వహించాలని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులుగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లోని గణపతి మండపాల వద్ద ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలను నిర్వహించవద్దని హింసాత్మక చర్యలకు పాల్పడవద్దని మత విద్వేశాలను రెచ్చగొట్టవదన్నారు. అందరు సమన్వయంతో నవరాత్రి ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సదన్‌కుమార్, ఎస్‌ఐ బండారి రాజు, హెడ్‌కానిస్టేబుల్ సురేష్, ఎల్లయ్య, కానిస్టేబుల్ సిహెచ్ రమేష్, బొట్ల రాజు, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిఫ్ దాస్యంకి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్

పరకాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ప్రభుత్వవిప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ శనివారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాల్లని భగవంతుడిని ప్రార్ధిస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్‌ఎస్ నాయకురాలు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు భక్తిభావనను పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కోరారు. ఈ మేరకు శనివారం వినాయక వేడుకల సందర్భంగా పట్టణంలోని 15వ వార్డు పరిధిలోని రాజక వాడలో తిప్పర్తి యుగేందర్‌చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా గణనాథుడికి పూలమాలలు వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన సమయంలో నిబంధనలను పాటించి జాగ్రత్తగా వ్యవహరించాల అన్నారు. వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, సిరికొండ శ్రీనివాస్‌చారి, కౌన్సిలర్ చందుపట్ల సుజాతసాయి, తిరుపతిరెడ్డి, మడికొండ సంపత్‌కుమార్, ఏకురాజు, శంకరాచారి, అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు, బండి వెంకటేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**శివాజీ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం...**

గణేష నవరాత్రోత్సవాల సందర్భంగా శివాజీ యువసేనా గణేష్ మండపం నందు మహాఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రోత్సవాల కమిటీ కన్వీనర్ డా.బండి విద్యాసాగర్, మున్సిపల్ కమీషనర్ శేషులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాటా డుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజం నందు సంఘటిత శక్తి ఏర్పడుతుందని అన్నారు. వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న శివాజీ యువసేన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు సూర సాంబలక్ష్మి, నర్సయ్య, రాజు, రవి, వెనిషెట్టి రాజేష్, నిఖిత్, నాగరాజు, హేమంత్, రాహుల్, సాయి, వంశీ, గణేష్, రవి, ఈశ్వర్, అలీ, తిరుపతి, సిద్దు, పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు దినసరి వేతనం 600 చెల్లించాలి

పర్వతగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



వ్యవసాయ కూలీలకు దినసరి వేతనం 600 రూపాయలు చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలకు కూలీ రేట్లు పెంచాలని ఒక ప్రకటణ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డిజిల్, గ్యాస్, వ్యవసాయ బ్రతుకులు భారంగా మారినవని నిత్యవసర వస్తువుల్లో ధరలు విపరీతంగా పెంచడం వలన ప్రజలకు నిత్యవసర ధరల ప్రకారంగా కూలీ రేట్లు పెంచి కనీసం 600 రూపాయలు చెల్లించాలని అన్నారు.వ్యవసాయ కూలలకు ఇచ్చే రోజు వారి కూలీ 600 ఇవ్వాలని, దాంతో పాటు నాటు వేసే కూలీలకు 4500 రూపాయలు ఇవ్వాలని పెరుగుతున్న ధరలను నియంత్రించాలని రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2016వ సంవత్సరంలో తీసుకొచ్చిన కనీస వేతన జీవోను ఇప్పటి వరకు సవరించలేదని 2016 కనీస వేతనాలు జీవోను వెంటనే సమీక్షించి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు నిర్ణయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసియాకుబ్, సిఐటియు మండల కన్వీనర్‌జిల్లా రమేష్, కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, జెరుపోతుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లతో ఎంతో మందికి భరోసా

### -మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఆసరా పింఛన్లు ఎంతో మందికి కొండంత భరోసా కల్పిస్తుందని పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాయల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో నూతనంగా మంజూరు అయిన ఆసరా పింఛన్లు గుర్తించి కార్డులనుక ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భ విజపాల్‌రెడ్డి మాట్లాడదుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసిఆర్ ఆసరా పింఛన్లు ఇస్తున్నారని వెల్లడించారు. దేశంలో రైతుబీమా, కళ్యాణలోక్ష్మి, కేసిఆర్ కిట్, రైతుబంధు తదితర వినూత్న పథకాలను అమలు చేస్తుందని, కేవలం టిఆర్‌ఎస్ ప్రభుత్వమేనని వివరించారు. ముఖ్యంగా ఒంటరి మహిళలకు వృద్దులకు, బీడి, చేనేత కార్మికులకు ఆసరా పింఛన్లు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. సీఎం కేసిఆర్ బంగారు తెలంగాణ లక్ష్యంగా పని చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూస్తుందని ఆరోపించారు. సీఎం కేసిఆర్ రైతు ప్రజా సంక్షేమ పథకాలను ఎన్ని అడ్డంకులు సృష్టించిన పథకాలను అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాకముందు విద్యుత్ సమస్యలతో రైతులు, ప్రజలు రోడ్డుపై ధర్నాలు,రాస్తారోకోలు



నిర్వహించే వారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే సీఎం కేసిఆర్ విద్యుత్ సమస్యలను అదిగమించి నిరంతరాయం24 గంటల పాటు విద్యుత్ అందజేస్తున్న విషయాన్ని వైస్ చైర్మన్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మార్త విక్రమ్, సోషల్ మీడియా బండి రమేష్‌గౌడ్, నాయకులు దార సతీష్, సూదమల్ల రజినీకాంత్, సూదమల్ల గణేష్, దార ప్రణయ్, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రచయితల నూతన కమిటీలు

పరకాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను, సమాజంలోని కుళ్లను కడిగేయాలని అనుకునేవారు, సమాజ హితం కోసం పాటుపడేవారు మంచి రచయితలుగా తీర్చిదిద్దడానికి తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల్లోని నూతన కమిటీలు ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుడుతుందని ఆసక్తి ఉన్న రచయితలు తమ సాహితి సేవను వివరిస్తూ సంక్షిప్తంగా ఈ నెల 15 లోపు తమ వృత్తి, ప్రవృత్తిలలో దరఖాస్తు చేసుకోవాలని, అన్ని పరిశీలించిన పిదప ఈ నెల 25 తర్వాత జిల్లా కమిటీలను ప్రకటిస్తామని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహా అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకరి దామోదర్, రాష్ట్ర కోశాధికారి కొల్లురి సంజీవరావులు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రచయితలు తమ పూర్తి వివరాలతో కామిడి సతీష్‌రెడ్డి, వాట్సాప్ నెంబర్ 9848445134, రావుల రాజేషం వాట్సాప్ నెంబర్ 9848811424 నెంబర్లకు తమ పూర్తి వివరాలు పంపాలని తెలంగాణ సామాజిక రయితల సంఘం కోరారు. ఎట్టి పరిస్థితిలో ఫోన్ చేయరాదని కేవలము వాట్సాప్ ద్వారా మాత్రమే సమాచారం పంపాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం అంటే భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే

### టిఎంపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గారే వెంకటేష్‌మాదిగ

రాయపర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం అంటే భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఉల్లంఘించడమే అని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి టిఎంపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గారె వెంకటేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడి నుండి తొలగించడం అగ్రకులాల దురహంకారానికి నిదర్శనం అని అంత గొప్ప మహనీయుని విగ్రహాన్ని తొలగించడం దురదృష్టకరమని, ఏకపక్ష నిర్ణయాన్ని ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన సంఘాలు అంబేద్కర్ సంఘాలు, విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన చోటనే ఉంచాలని డిమాండ్‌చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా చట్టానికి లోబడి శాంతియుతంగా ప్రజాస్వామ్యహక్కులను రక్షించుకోవాలని గారే వెంకటేష్ మాదిగ అన్నారు.

# దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య శ్రీనివాసరావుకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.టి.శ్రీనివాసరావుకు దూరవిద్య ఉద్యోగుల సంఘం నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన శ్రీనివాసరావును శనివారం దూరవిద్యకేంద్రంలోని డైరెక్టర్ ఛాంబర్‌లో దూరవిద్య కేంద్రం పీఆర్‌వో డాక్టర్ సంగాల ఎఫ్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో శాలువా కప్పిపుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దూరవిద్యకేంద్రం ఉద్యోగులు డాక్టర్ నల్లని శ్రీనివాస్, పీఆర్వో డాక్టర్‌సంగాల ఎఫ్రెమ్‌రాజ్, డాక్టర్ నల్ల వేమన, కేయూ ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్



సెక్రటరీ పోలెపాక ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**- ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం..:**

కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.టి.శ్రీనివాసరావుకు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన సందర్భంగా శనివారం దూరవిద్యకేంద్రంలోని డైరెక్టర్ ఛాంబర్‌లో దూరవిద్య కేంద్రం కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొట్టె భాస్కర్ ఆధ్వర్యంలో వాలువా, పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం ఉద్యోగులు డాక్టర్ సోమరాతి భిక్షపతి, డాక్టర్ నల్లవేమన తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారానికి దినకర్

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజురాబాద్‌కు ఆంగ్లవిభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పాలకుర్తి దినకర్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారానికి ఎంపికయ్యారు. డా.దినకర్ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎంఎ. ఇంగ్లీష్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే ట్రాన్స్‌లేషన్ స్టడీస్‌లో పిహెచ్‌డి సాధించారు. ఈఎఫ్ఎల్ యూనివర్సిటి నుండి పీజీ డీటీఈ పూర్తి చేసిన దినకర్ బెంగుళూరులోని ఆర్ఐ ఇఎస్‌టిలో జరిగిన టీచర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో దక్షిణ భారతదేశంలో పాల్గొన్న వారిలో ప్రథముడిగా నిలిచారు. డా.దినకర్ 9 అంతర్జాతీయ సెమినార్‌లలో 36 జాతీయ సెమినారలలో పత్ర సమర్పణ చేశారు. వీరు రాసిన 70కి పైగా పరిశోధన పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో అచ్చుయ్యాయి. దినకర్ 50కి పైగా తెలంగాణ కథలను 100కి పైగా తెలుగు కవితలను ఆంగ్లంలోకి అనువదించారు. డా.దినకర్ 18 పుస్తకాలను రచించడమే కాకుండా ఏడు పుస్తకాలకు సంపాదకుడిగా వ్యవహరించారు. కాకతీయ శాతవాహన విశ్వవిద్యాలయంలో డిగ్రీ పాఠ్యపుస్తక రచయితగా పలువురి ప్రశంసలు అందుకున్నారు. భారత పూర్వ ప్రధాని పీవీ నర్సింహరావు సాహిత్యం చేసి పరిశోధనలకు అనువాదాలకు గాను పీవీ నర్సింహరావు స్మారక అవార్డును అందుకున్నారు. ఉన్నత విద్యారంగంలో చేసిన విశేష కృషికి గాను గత సంవత్సరం హింది గ్లోబల్ స్పెషల్ ఫ్యాకల్టీ అవార్డును కళాశాల విద్యా కమీషనర్ నవీన్ మిట్టల్ చేతుల మీదుగా అందుకున్నారు.

## నేరేడుపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షునిగా మోత్కూరు భాస్కర్

శాయంపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు శాయంపేట మండలం నేరేడుపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది. మండల నాయకులు గ్రామ కమిటీ నిర్వహించారు. నేరేడుపల్లి కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడుగా మోత్కూరు భాస్కర్, యూత్ అధ్యక్షుడుగా మడికొండ పవన్‌కళ్యాణ్, రైతుసంఘం అధ్యక్షుడిగా పల్లెకృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలుగా కుక్కల కమలమ్మ, ఐఎన్‌టీయుసీ అధ్యక్షులుగా ఇంకెల్లి మల్లేశ్ ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు దుబాస్ కృష్ణమూర్తి, మారేపల్లి బుజ్జన్న, చింతల భాస్కర్, మ్రి రమేష్, ఏరుకొండ శంకర్, మారపల్లి రాజేందర్, సతీష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పోషకహారంపై అవగహన సమావేశం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలం లోని బతికపల్లి గ్రామంలో శనివారం పోషకహారంపై అవగహన సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమా వేశంలో సర్పంచ్ తాటిపర్తి శోభరాణి మాట్లాడుతూ గర్భీనీలు, బాలింతాలు, పిల్లలు పోషకహారం తీసుకోవటం వలన కలిగే లాభాలను వివరించారు. పుట్టిన పిల్లలకు వైద్య సిబ్బంది చెప్పిన విధంగా టీకాలు వేయించాలన్నారు. పోషకహారం ప్రతి ఒక్కరు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మహేంధర్, కార్యదర్శి ప్రేమలత, అంగన్‌వాడీలు రత్నమాల, మణెమ్మ, రమాదేవి, శైలజ, సౌజన్య, జమున, ఎఎస్ం సంధ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:



తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాల ప్రారంభంలో భాగంగా మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించే కార్యక్రమాలను కెబినెట్ నిర్ణయించారు. సెప్టెంబర్ 16వ తేదిన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులు, యువతీ యువకులు భారీ ర్యాలీలు నిర్వహించాలి. సెప్టెంబర్ 17 ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు పబ్లిక్‌గార్డెన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తారు. అదే రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో మంత్రులు, మున్సిపాలిటి, పంచాయతీ కేంద్రాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు, జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలి. అదే రోజున మధ్యాహ్నం బంజార ఆదివాసి భవన్‌లో ప్రారంభోత్సవం, నక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా ఎన్‌టిఆర్ స్టేడియం వరకు భారీ ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం అక్కడే బహిరంగ సభ నిర్వహిస్తారని, ఈ సభకు ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. సెప్టెంబర్ 18న అన్ని జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర్య సమరయోదులకు సన్మానాలు చేయాలి. కవులు కళాకారులను గుర్తించి సత్కరించాలి. ఘనంగా తెలంగాణ స్ఫూర్తిని చాటేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి.

## దూరవిద్య డిగ్రీ, పీజీ ప్రవేశాల నోటిఫికేషన్ బ్రోచర్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



2022-23విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య డిగ్రీ, పీజీ ప్రవేశాల నోటిఫికేషన్ బ్రోచర్‌ను వీసీ ఆచార్య టి.రమేష్ విడుదల చేశారు. ప్రవేశం కోరే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో దూరవిద్య ప్రధాన కార్యాలయంలో ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయవచ్చునని, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబరు 10వరకు, అపరాధ రుసుము రూ.100తో అక్టోబరు 22వరకు, అపరాధ రుసుము రూ.300తో అక్టోబరు 31వరకు, రూ.500తో నవంబరు 7వరకు ఉన్నట్లు దూరవిద్య కేంరద సంచాలకులు టి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం బ్రోచర్ ఆవిష్కరణలో దూరవిద్య కేంద్ర సహాయ సంచాలకులు డాక్టర్ పి.కరుణాకర్‌తో పాటు ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, డాక్టర్ పెద్ది వెంకటయ్య పాల్గొన్నారు.




## ఛలో డిల్లీ కార్యక్రమానికి తరళిన కాంగ్రెస్ నాయకులు

ప్రభాతవార్త ప్రతినిధి,హన్మకొండ



ఏఐసీసీ ఆధ్వర్యంలో నేడు ఢిల్లీలో నిర్వహించే మేహంగాయి పై హల్లా బోల్ ధర్నాలో పాల్గొనడానికి ఛలో ఢిల్లీ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రావు మరియు కాంగ్రెస్ నేతలు వెళ్తున్నారు.పెరిగిన నిత్యావసర ధరల పెరుగుదల పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదల,క్షీణించిన ఆర్థిక పరిస్థితిని నిరసిస్తూ ఏఐసీసీ ఆధ్వర్యంలో నేడు దేశ రాజధాని ఢిల్లీలో మేహంగాయి పై హల్లా బోల్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో దేశంలో అన్ని రాష్ట్రాల ను ండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని ఏఐసీసీ,టీపిసీసీ పిలుపునివ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో హన్మకొండ జిల్లా నుండి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రావు,కరీంనగర్ జిల్లా నుండి టిపిసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తెలంగాణా ఎక్స్ ప్రెస్‌లో ధర్నాలో పాల్గొనడానికి ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా బాధ్యతలు చేపట్టిన భీమానాయక్

ప్రభాతవార్త ప్రతినిధి,హన్మకొండ



వరంగల్ హెడ్‌క్వార్టర్‌లో భద్రాద్రి సర్కిల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా డి.భీమానాయక్ ఐఎఫ్ఎస్ వరంగల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కార్యాలయంలో శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పని చేసిన శ్రీమతి యస్.జే.ఆశ ఐఎఫ్ఎస్ రాజన్న సర్కిల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బదిలీపై వెళ్ళడం జరిగింది.కొత్తగూడెం,ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జిల్లాల అటవీ పదవీ ఈ భద్రాద్రి సర్కిల్ పరిధిలోకి వస్తుంది.ఈ భద్రాద్రి అటవీ సర్కిల్‌కు హెడ్‌క్వార్టర్‌గా సుబేదారి వరంగల్ అటవీ కాంప్లెక్స్‌లో గల ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ కార్యాలయం పని చేయనుంది.

## కేయూ విశ్రాంత ఆచార్యులు దినకర్ సర్ దేశముఖ్ కన్నుమూత

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



కేయూ విశ్రాంత భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య దినకర్ సర్ దేశ్‌ముఖ్ (87) శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో కన్నుమూసారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు. గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురయ్యారు. ఆచార్య దేశ్‌ముఖ్ 1961సంవత్సరంలో అధ్యాపకునిగా ప్రవేశించారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని వీసీ ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి అన్నారు. వారి కుటుంబానికి తమ సంతాపం తెలియచేశారు. భౌతికశాస్త్ర విభాగం ఆచార్యులు కూడా ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో అంతిమయాత్ర ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# నర్సంపేట వార్త

## గుడుంబా స్థావరాలపై దాడులు

***ఖానాపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త***

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీస్ అధికారులు గుడుంబా



స్థావరాలపై మండలంలోని నాజితండాలో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 800ల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కున్సోతు బాస్కర్, కున్సోతు దేవ్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా అమ్మినా వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మురళీధర్ అన్నారు.ఈ దాడుల్లో నర్సంపేట ఎక్సైజ్ సిఐ రాజసమ్మయ్య, ఖానాపురం ఎస్ఐ తిరుపతితో పాటు ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

***నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త***

పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన సంఘటన పట్టణంలోని పాఖాల రోడ్డులోని కొత్తగా నిర్మిస్తున్న హాస్పిటల్ దగ్గర నెలకొంది. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 9100 రూపాయలను, మూడు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి చర్యలు ఎవరైనా పాల్పడితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

***గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:***

ఖచ్చితమైన సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా మండల పరిధి చిన్నకిష్టాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నర్సయ్య అనే ఉపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాళోత్ సురేష్ సంబందిత అధికారులను కోరారు. శనివారం గ్రామంలోని పాఠశాలలను గం.3.35 లకు సందర్శించడానికి వెళ్ళగా అప్పటికే పాఠశాలకు తాళం వేసి ఉందని, నిర్ణీత సమయానికి ముందే వెళ్తు ఉదయం పాఠశాలకు ఆలస్యంగా వస్తున్నట్లు ఆయన ఆరోపించారు. పాఠశాల విధుల విషయంలో సమయపాలన పాటించడం లేదని సంబందిత ఉపాధ్యాయుడిని అడగగా ఉన్నతాధికారుల అనుమతి ఉన్నట్లు తెలిపారని పెర్కొన్నారు. పాఠశాలలో బయోమెట్రిక్ విధానం ఉన్నా లెక్కచేయక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాద్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈవిషయంపై నాదృష్టికి వచ్చిందని విచారణ చేపడతామని కాంప్లెక్స్ హెచ్ఎం ఆర్. వెంకట్రావ్ వివరణ ఇచ్చారు.



## మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాధకరం

***చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త***

మద్యం సేవించి వాహనాలు నడపడం ఎంతో ప్రమాధకరమని చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్ అన్నారు. నర్సంపేట, నెక్కొండ ప్రధానరహదారిపై శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులను ఆపి మద్యం సేవించారా లేదా అని వారికి పరీక్షలు నిర్వహించారు. అలాగే వాహనాలకు సంబందించిన దవీకరణ పత్రాలు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాధాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఇందుకు అతివేగం మద్యం సేవించడమే కారణమన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. దీంతో ప్రమాధాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చున్నారు. ఇప్పటికైనా వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్‌కానిస్టేబుల్ ఉపేందర్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రారంభమైన పోషణ్ అభియాన్ వేడుకలు

***చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త***

పోషన్ అభియాన్ వేడుకలు మండలంలో శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పోషణ మాసోత్సవాల వేడుకల్లో భాగంగా ఎల్లాయిగూడెం సెక్టార్ పరిధిలోని రాములుతండాలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అలాగే బాలింతలకు, చిన్నారులకు పోషకాహారాన్ని అందించారు. వారందరికి ప్రతిజ్ఞ నిర్వహించి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణీ అయినటువంటి ప్రతి స్త్రీ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కావాల్సిన ఆహార పదార్థాలు తీసుకుంటేనే చిన్నారులు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. వీటితో పాటు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. క్రమం తప్పకుండా గుడ్లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ బోడ బిజయ, ఎంపిటిసి రమాబాయి, ఏఎన్ఎం కవిత, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు విష్ణువర్ధన్,అంగన్‌వాడి టీచర్లు మంజుల, ఉమ, రాణి, అరుణకుమారి, కృష్ణవేణి, పుష్ప. సుగుణ, స్వరూప, సతీదేవి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న యువత

***గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:***

చనిపోయారంటే ఎంతో దూరం, మృతదేహాన్ని ముట్టుకోవాలంటే వామ్మో.. అంటు భయపడే ఈరోజులలో అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్సకోసం వచ్చి మృతిచెందిన ఓమహిళను వీల్‌చైర్‌పై యువత ఆమే ఇంటికి చేర్చి మానవత్వం చాటుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. వివరాలలోకి వెళ్తే..మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో ఓఅద్దె ఇంట్లో నివసిస్తు జీవనం గడుపుతున్న నిరుపేదరాలు ఆర్మూరు పద్మ(42) గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ప్రవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేక ఇంట్లోనే అవస్థలు పడుతు రోజులు గడుపుతుంది. విషయాన్ని తెలుసుకొని స్థానికులు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకరాగా వైద్యులు పరిక్షించి మెరుగైన వైద్యం అవసరమని జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్ళాలని సూచించగా వైద్యసిబ్బంది డోర్నకల్ 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో ఆమహిళ ఆసుపత్రిలోనే మృతిచెందింది. మృతదేహాన్ని ఇంటికి చేర్చడానికి ప్రవేటు వాహనాలు 6వేలకు పైగా అడుగుతుండగా భరించే స్థోమత లేకపోవడం ఎవరు ముందుకు రాకపోవడంతో మండల పరిధి కిష్టాపురం గ్రామానికి చెందిన యువత వీల్‌చైర్లో కూర్చోబెట్టి ఇంటికి తరలించి మానవత్వం చాటి ఆదర్శంగా నిలిచారు. విషయాన్ని తెలుసుకొని పలువురు యువతను అభినందించారు.

**ఆర్థిక సహాయం అందజేత:**

ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని మృతిచెందిన నిరుపేద మహిళ దహన సంస్కారాల నిమిత్తం ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇ ంకా ఏమైనా అవసరమనైతే వస్తురూపేనా గాని మరేవిధమైన ఇతర సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## నేడు మానుకోటకు కేంద్ర మంత్రి రాక

***మహబూబాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:***



జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతంతో పాటు బూతు స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకత్వం పనితీరు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం నేడు జిల్లా కేంద్రానికి కేంద్ర ఈశాన్య రాష్ట్రాల సహకార శాఖల మంత్రి బిఎల్ వర్మ రానున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లాలో తొర్రూరు, దంతాలపల్లి నుండి మరిపెడ చేరుకొని అక్కడ నుండి కురవిలో వీరభద్ర స్వామిని దర్శించుకొని అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని విఆర్ఎన్ గార్డెన్‌లో జరిగే కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని ముత్యాలమ్మగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డి నివాసంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం అనంతరం నేరుగా గూడూరుకు చేరుకొని అక్కడ రాత్రి బస చేసి అక్కడ నుండి సోమవారం ఉదయం కేసముద్రం చేరుకొని పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## డిజె సౌండ్‌సిస్టంలకు అనుమతి లేదు

***గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:***

గణపతి నవరాత్రి ఉత్సవాలలో, గణపతి నిమజ్జన కార్యక్రమాలలో డిజెసౌండ్ సిస్టం ఉపయోగించరాదని ఎటువంటి అనుమతి లేదని ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో డిజెసౌండ్ సిస్టం నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నవరాత్రుల కార్యక్రమాలలో డిజె నిర్వహించడానికి అనుమతులు లేవని సూచించారు. నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాల్లో గాని డిజె నిర్వహించి అవాంచనీయమైన సంఘటనలకు బాధ్యులు అయితే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డిజె యజమానులను తహశీల్దార్ రాము ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ రాము, తదితరులున్నారు.



# విద్యా వ్యాప్తికై లీడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### --- ములుగు ఎమ్మెల్యే సీతక్క

### -- హగ్ ఎ బుక్ చాలెంజ్ పోస్టర్ విడుదల

*ములుగు టౌన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*

లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లల్లో పఠనాసక్తిని పెంచడానికి వినూత్నంగా రూపొందించిన హగ్ ఎ బుక్ చాలెంజ్-ఉద్యమంగా చదువు అనే పోస్టర్‌ని ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో విభిన్నమైన కార్యక్రమాలను రూపొందిస్తూ విద్యార్థుల వద్దకు పుస్తకాలను చేర్చాలనే కృషిలో భాగంగా లీడ్ చిల్డ్రన్ లైబ్రరీని స్థాపించిన కాసుల రవికుమార్ హగ్ ఎ బుక్ చాలెంజ్ రూపొందించడం ఎంతో వినూత్నంగా ఉందన్నారు. పుస్తకాలను హత్తుకున్న వారు జీవితంలో తలెత్తుకుని జీవిస్తారని అన్నారు. వివిధ గ్రామాలలో గ్రంథాలయాలను ప్రారంభించడం, లీడ్ సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు తన ఇంటిలోనే పిల్లల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన రవికుమార్ ఆదర్శ ఉపాధ్యాయులని, వారు ఎందరికో స్ఫూర్తి అని కొనియాడారు. వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. హగ్ ఎ బుక్ చాలెంజ్‌లో కవులు, రచయితలు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూధన్ పాల్గొన్నారు.



# మండలం ప్రకటించకపోతే ఎర్రమట్టి క్వారీలను అడ్డుకుంటాం

### మల్లంపల్లి డ్రైవర్ అసోసియేషన్ నాయకులు

*ములుగు టౌన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు 39వ రోజుకు చేరుకోగా మల్లంపల్లి డ్రైవర్ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తడిగొప్పుల రమేష్ మాట్లాడుతూ సహజ వనరులైన ఎర్రమట్టి, ఐరన్ ముడి సరుకులు మల్లంపల్లిలో పుష్కలంగా లభిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న మల్లంపల్లిని మండలంగా ప్రకటించక పోవడం బాధాకరమన్నారు. ఇక్కడి వనరులతో రాష్ట్రం అభివృద్ది చెంది, పాలకులు మాత్రం మల్లంపల్లిని నిర్లక్ష్యానికి గురిచేయడం అత్యంత దారుణమని అన్నారు. ఇక్కడ వచ్చే ఆదాయంతో భవిష్యత్ తరాలు అయినా బాగుపడతాయని తెలిపారు. మండలంగా ప్రకటించకపోతే డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఎర్రమట్టి క్వారీలను నడవనీయమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు గన్నారపు ఐలయ్య, బయ్య సదానందం, ఎర్రం రాజయ్య, మురారి కుమార్, ఈద చింటు, తాళ్లపెల్లి రాంబాబు, పల్లెబోయిన శీను, కొడారి లక్ష్మన్, చిట్టి సాంబయ్య, రవీందర్‌రెడ్డి, ఇమ్రాన్, తేలు ప్రవీణ్, కాసెట్టి రంజిత్, సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకా ంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, డాక్టర్ రవిబాబు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్ రెడ్డి, ముత్యాల వెంకటేశ్వర్లు, కందగట్ల ప్రదీప్, కర్ణాకర్ రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, ల్యాద లక్ష్మణ్, రాజేశ్వర్ రావు, భాషబోయిన సురేష్, తాళ్లపెల్లి సాంబన్న, కొంగరి నరేందర్, కొంగరి పైడి, లద్దునూరి రాజశేఖర్, మంద చింటు పాల్గొన్నారు.




# మల్లయ్య పంతులు చొరవతో స్పందించిన ప్రియనేస్తం

### చల్వాయి పాఠశాలకు డెస్కు బెంచీలు అందజేత

### పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

### ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పింగిలి నాగరాజు

*ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*

ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య చొరవతో గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పింగిలి నాగరాజు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు 20 వేలు విలువేసే ఐరన్ ద్యుయల్ డెస్క్ బెంచీలు శనివారం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్‌కు ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మీ, చాపల ఉమాదేవిల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సమాజం నుండి ఎన్నో రకాల సేవలను పొందుతున్నానని, నాకు అనేక రకాలుగా సేవలందిస్తున్న సమాజానికి తిరిగి నా వంతు సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో చుదువుతున్న నిరుపేద విద్యార్థులకు సౌకర్యం చేయాలనే లక్ష్యంతో విద్యార్థులకు బెంచీలు, స్టడీ మెటీరియల్, నోటు పుస్తకాలు, విద్యా విషయక సామాగ్రిని వితరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాల్లోకి ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే సామాజిక సేవలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామరాజు సమ్మయ్య, బూత్కూరి శ్యాం సుందర్ రెడ్డి, అందే రమాదేవి, శ్రీరాములు, భూక్య సరిత, సుతారి మురళీధర్, ముదుంబా వెంకటరమణ మూర్తి, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి, కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.



# పేదల అభివృద్ధే సిఎం కేసిఆర్ ధ్యేయం

### అర్హులందరికి ఆసరా పెన్షన్‌లు

### దేశానికి దిక్సూచి ముఖ్యమంత్రి కేసిఆర్

### ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్

*ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*

నిరుపేదల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు ఎంపీడీఓ కార్యాలయంలో ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసే కార్య క్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై పెన్షన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి సిఎం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందిస్తూ దేశానికే దిక్సూచిగా తయారయ్యాడని ఆమె పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్దులకు, వితంతువులకు 2016 రూపాయలు, వికలాంగులకు, 3016 రూపాయలు పెన్షన్ అందజేస్తున్నారని ఆమె తెలిపారు. పేదల గుండె ధైర్యం కేసిఆర్ అని ఇంటికి పెద్ద కొడుకై ముసలి వాళ్ల బాధలు తీర్చుతున్నారని వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు, బీడి కార్మికులకు, గీత కార్మికులకు, పెన్షన్ ఇస్తున్నారని ఆమె అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 లక్షల కొత్త పెన్షన్‌లు మంజూరు చేసి అందజేస్తున్నారని, మొత్తం కలిపి 46 లక్షల మార్కు దాటాయని ఆమె వివరించారు. పెన్షన్ లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటారని ఆమె పేర్కొన్నారు. పెన్షన్ కార్డుల పంపిణీ అనంతరం సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్, ఎంపీటీసీలు గొర్రె సమ్మయ య్య, పుష్పలత సత్యనారాయణ, లాలు, విజయ, సర్పంచ్ మాలోతు రవీందర్, అన్ని గ్రామాల సర్పంచులు, ఆసరా పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## 7న రామప్ప కొబ్బరి కాయల వేలం పాట

### ఈఓ బిల్ల శ్రీనివాస్

*వెంకటాపూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రఖ్యాతి గాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు కై వేలం పాట ఈ నెల 7వ తేదీన 11 గంటలకు నిర్వహిస్తున్నామని కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తెలిపారు. టెండరు వేలం పాటలో పాల్గొను వారు ధరావత్తు సొమ్ము రూ. 1 లక్షా 50 వేలు ఏదేని జాతీయ బ్యాంకు డిడి తీసి గణపురం బ్యాంకులో చెల్లబాటు అయ్యే విధంగా తీసి ఉండాలని, టెండరులో పాల్గొనే వారు ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5 గంటల దేవస్థానం కార్యాలయంలో రూ. 100 లు చెల్లించి షెడ్యూల్ పొందగలరు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ మొత్తం తేదీ 7న ఉదయం 9 గంటల నుండి 10.45 నిమిషాల వరకు ఈఓ కార్యాలయంలోని టెండరు బాక్స్‌లో వేయాలని అదే రోజు సాయంత్రం 11 గంటలకు దేవాదాయ శాఖ అధికారులు, పాటదారుల సమక్షంలో షీల్డు టెండరు విప్పబడునని ఆయన పేర్కొన్నారు. టెండరు దక్కించుకున్న వారు 16 సెప్టెంబర్ 2022 నుండి 15 సెప్టెంబర్ 2023 వరకు కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకోవచు ్చనని ఈఓ స్పష్టం చేశారు. దేవాలయంలో బకాయి పడినవారు కాని, ఏ ఇతర లావాదేవీలు ఉన్న పాటలో పాల్గొనుటకు వీలు లేదని ఆయన తెలిపారు. హెచ్చు పాటదారు ధరావత్తు సొమ్ముతో కలిపి మిగిలినా పాట సొమ్ములో సగం వెంటనే చెల్లించవలెనని ఆయన కోరారు. మిగతా సగం సొమ్ముకు రెండు వాయిదాలలో తేదీ 20 ఫిబ్రవరి 2023, 5 మార్చి 2023 న పోస్ట్ డేటెడ్ చెక్కులు ద్వారా దేవస్థానానికి ఇవ్వాలని ఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. పాట షరతులు ఉల్లంఘించి భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించిన, దేవస్థాన ఆచార, వ్యవహారములకు ఎలాంటి అవరోధాలు కలిగించిన, పరిశుభ్రత పాటించకున్న ఎలాంటి నోటీసుతో నిమిత్తం లేకుండా వారి లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు.

## వినూత్న రీతిలో వీఆర్ఏల నిరసన

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం వీఆర్ఏలు వినూత్న రీతిలో సీఎం కేసీఆర్ చిత్ర పటం ముందు ఖాళీ విస్తరాకులు వేసుకొని దండం పెడుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ సందర్భంగా ములుగు జిల్లా వీఆర్ఏల ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మె నేటికి 42 రోజులు కావొస్తుందని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. పే స్కేలు, రెగ్యులరైజేషన్, అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని రిటైర్డు వీఆర్ఏల కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జబ్బ నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి వెంకటయ్య, గోగు విజలక్ష్మీ, జేఏసీ కన్వీనర్ బొల్లె రాము, కాళ్ల రాము, కో కన్వీనర్ మాదరి దేవి, బత్తుల కృష్ణ, బందెల నర్స య్య, గద్దల కృష్ణ, కంచె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు అందుకున్న భద్రయ్య

*ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నరా ్సపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త అక్షరజ్యోతి కరస్పాండెంట్ మొగుళ్ల భ ద్రయ్య డాక్టరేట్ అవార్డు తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని హోసూరులోని ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలువురు సామాజివేత్తలు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# పోషణ మాసం సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశం



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమన్వయ సమావేశం హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ ఆధికారి ఎం. సబిత అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోషన్ మాసం కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని, ఆరు నెలల లోపు పిల్లలకు పూర్తిగా తల్లిపాలు ఇవ్వాలని, పిల్లలు (0-5) నిమిత్తం సంబందిత శాఖ అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, యుక్త వయస్సు బాలికలు గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడం గురించి తెలియజేయాని కోరారు. సెప్టెంబర్ 1 నుండి 15 వరకు ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ డ్రైవ్ అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించాలని, పిల్లలందరి ఎత్తు బరువు తూసి వారి పెరుగుదల వివరాలు, పోషన్ ట్రాక్‌లో అప్‌డేట్ చేయాలని, తక్కువ, అతి తక్కువ బరువు ఉన్న పిల్లల తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని వైద్య అధికారులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషణ మాసం వివరాలు ఎటువంటి సమీక్షా సమావేశాలు, అవగాహన సదస్సుల ద్వారా జిల్లా అధికారులు, మండల అధికారుల ద్వారా ప్రజల వద్దకు సమాచారం చేరుతుందని పిల్లలు, తల్లులు, బాలింతలు అందరు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా జిల్లా పరిధిలో అతి తక్కువ బరువు ఉన్న పిల్లలకు నూ ్యట్రీషినల్ రిహబిలిటేషన్ సెంటర్‌కు రిఫర్ చేసి వారి పోషణ స్థాయి పెరిగే విధంగా చేస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్‌లో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాల ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని 3ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్‌వాడి కేంద్రాలలో ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ డ్రైవ్, జన చైతన్య కార్యక్రమాలు, కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు, న్యూట్రీగార్డెన్ డ్రైవ్‌వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జడ్పీస్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ పిట్టల శ్రీలత మాట్లాడుతూ ఐసిడిఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, మెడికల్ ఆఫీసర్లు కలిసి పోషణ మాసం సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో పోషకాహారం, సమతౌల్య ఆహారంపైన మంచి అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీలత, కళ్యాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, జిల్లా అదనపు వైద్యాధికారి మదన్‌మోహన్‌రావు, ఇమ్యూనైజేషన్ అధికారి డా.గీతాలక్ష్మి, సీడీపీవోలు కే.మధురిమ, స్వరూప, భాగ్యలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట

## జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



**శాయంపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరుచేసిన పదిలక్షల ఆసరా పెన్షన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం శాయంపేట మండలంలోని గట్లకనిపర్తి, నరసింహులపల్లి, సూరంపల్లి, మైలారం, జోగంపల్లి, పెద్దకొడపాక, గోవిందాపూర్ గ్రామాలలో ముఖ్యఅతిథులుగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన వరంగల్ జిల్లా జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఈ పర్యటనలో జడ్పీచైర్మన్ అంగన్‌వాడీ కేంరదాన్ని తనిఖీచేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించబడుతున్న గణనాథున్ని మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎద్దకొడెపాక గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఇంటికి పెద్దకొడుకులా ఆసరాగా నిలిచి ఆసరాపెన్షన్ ఇస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మండల, జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి : ఎంపిపి

**ఖానాపురం, సెప్టెంబర్ 3 , ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు సుమారు పదివేల విలువ గల వస్తువులను ఇదే గ్రామానికి చెందిన తొట్ల వెంకటేశ్వర్లను అభినందించారు. ఇదే గ్రామానికి చెందిన శ్రీను విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్‌లను అందించారు. వీరిని ఓడీసీఎంఎస్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావులు అభినందించారు. అలాగే ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తి తమ గ్రామ పాఠశాలలకు ఏదో రకంగా సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ ఉపేందర్, ఎంపిటిసి పూల్‌సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విచారణ చేపట్టాలని డిసిఓకు వినతి



**నెల్లికుదురు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త**
మండలంలోని నైనాల గ్రామ శివారులో పిఏసిఎస్ నెల్లికుదురు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహాకులే రైతుల నుండి తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేసి దాదాపు 8లారీల వరిధాన్యంను ఇదే కొనుగోలు కేంద్రంలో విక్రయించారని, సంబందిత ఆధారాలతో విచారణ చేపట్టాల్సిందిగా జిల్లా డిసిఓ ఖుర్షిద్‌కు వినతి పత్రం అందచేసినట్లు నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్లు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రానికి చెందిన నిర్వాహాకులు కైత శ్రీనివాస్,చైర్మెన్‌తో కలిసి 8లారీల వరిధాన్యంను సొసైటీ స్లిప్పుల పేరుతో విక్రయించారని ఆరోపించారు. సొసైటీని దుర్వినియోగం చేస్తున్న వారిపై ప్రభుత్వ అడిటర్లతో విచారణ చేపట్టి,మహాజన సభను ఏర్పాటుచేసి బైలా వివరించాలని సంబందిత అధికారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్ల సోమయ్య,రావుల సతీష్,వీరభద్రయ్య,మంగిలాల్ నాయకుల దండంపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పిర్యాదు చేసింది నిజమే,విచారణ చేపట్టి

## నిజనిర్ధారణ చేస్తాం : డిసిఓ ఖుర్షిద్

పిఏసిఎస్ నెల్లికుదురు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో దాదాపు 8లారీల వరిధాన్యంను ప్రవేట్‌గా రైతుల వద్దనుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి,ప్రభుత్వం అందించే ఎక్కువ ధరకు బినామీ రైతుల పేర్లపై ట్రక్ చిట్టీలు పెట్టి విక్రయించారని డైరెక్టర్లు తమకు ట్రక్‌చిట్లతో కూడిన ఆదారాలను అందచేస్తు పిర్యాధు చేశారు.త్వరలో విచారణ చేపడుతాం.

# కుట్ర పూరితంగా ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం తీర్మాణం

## ఉత్కంఠ రేపిన అవిశ్వాస తీర్మాణం



**నెక్కొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**
సామాజిక వర్గానికి చెందిన ఉపసర ంపచ్‌పై అవిశ్వాసం పెట్టిన ప్రతిపక్షాల కుట్రలు వీగిపోయాయని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ అన్నారు. మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌పై వార్డు సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం మండలంలో ఉత్కంఠ రేపింది. అనేక మలుపులు తిరిగిన ఈ అవిశ్వాసంలో అధికార టిఆర్ఎస్ పార్టీ ఈ రోజు గ్రామపంచాయతీలో ఆర్డీవో సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశానికి 13మంది వార్డు సభ్యులతో కేవలం ఆరుగురు వార్డు సభ్యులు అవిశ్వాసానికి మద్దతుగా, కోరం లేనందున ప్రస్తుతం ఉన్న ఉపసర్పంచ్ వీరభద్రమే పదవిలో కొనసాగుతారని తెలిపారు. సామాజిక వర్గానికి చెందిన ఉపసర ంపచ్‌పై అవిశ్వాసం పెట్టిన ప్రతిపక్షాల కుట్రలు వీగిపోయాయని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధికోసమే అవిశ్వాసం పెట్టాయన్నారు. ఈ రోజు ప్రతిపక్షాల కుట్రలు భగ్నమయ్యాయని అన్నారు. గ్రామాభివృద్ధికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని కుట్రపూర్తి రాజకీయాలతో అభివృద్ధిని అడ్డుకోవడం ప్రతిపక్షాలకు తగదన్నారు. ఇకనైనా రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై ప్రతిపక్షాలు దృష్టి పెట్టాలని హితువుపలికారు. మద్దతుగా నిలిచిన వార్డు సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మారం రాము, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి, తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెను ప్రకారం భోజనం అందివ్వాలి : వైస్ ఎంపిపి



**నెల్లికుదురు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త**

విద్యార్థులకు ప్రతి రోజు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందివ్వాలి స్థానిక వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ వార్డెన్‌కు సూచించారు.శనివారం ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను పలువురితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్లో వండుతున్న వంటకాలను పరిశీలించారు.విద్యార్థులను పలు విషయాలను సేకరించారు.అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.

# నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమం

**కాశిబుగ్గ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 21వ డివిజన్‌లోని శ్రీ జై భవాని గణేష్ యూత్ అసోసియేషన్ కాశిబుగ్గ తిలక్‌రోడ్‌కు చెందిన వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపి నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు శ్రీధర్, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ కుసుమ సతీష్, అచ్చ విద్యాసాగర్, జైభవాని గణేష్ యూత్ అసోసియేషన్ కమిటీ మెంబర్, సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, స్తానిక నాయకులు కలిసి బీజేపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు తీర్థ ప్రసాదాలు అందించి ఆత్మీయంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు

## జిల్లా కలెక్టర్ బి.గోపి

**వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల విచారణ, పరిహారం చెల్లింపుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తుందని కలెక్టర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మీద జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు త్వరాగా జారీ అయ్యేలా ఆర్డీఓలు పర్యవేక్షించాలన్నారు. ల్యాండ్‌కి సంబంధించిన సమస్యలు ధరణి ద్వారా మాత్రమే పరిష్కారం అవుతాయని కోర్టు ఇచ్చే ఆర్డర్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని సమావేశంలోని కమిటీ సభ్యులు తెలిపిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డీసీపీ వెంకటలక్ష్మి, అదనపు కలెక్టర్ హరిసింగ్, శ్రీవాత్సవ పాల్గొన్నారు.








# మహాలడ్డు ప్రసాదంను తయారీని ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని



**కాశిబుగ్గ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రి సందర్భంగా కాశిబుగ్గ వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో 116 కిలోలల లడ్డును 5 సోమవారం అందించనున్నారు. ఆ లడ్డూప్రసాదం తయారీ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డూ తయారీ ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వర్తకసంఘం వారు ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, వర్తకసంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి సముద్రాల పరమేశ్వర్ లడ్డూ తయారీ చేసి గణనాథునికి సమర్పిస్తున్న బాంబుల కుమార్, గోరంటాల మనోహర్, వేముల నాగరాజు, మాటేటి విద్యాసాగర్, ఓం ప్రకాష్ కొలరియా, మండల శ్రీరాములు, వడిచెర్ల సదానందం, వర్తకసంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ భద్రకాళి పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు లక్ష్మి గణపతి పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు కాశిబుగ్గ మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ బొడ్రాయి

# 12వ వార్షికోత్సవ ఉత్సవాలు

## పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజవకర్గం 27వ డివిజన్‌లోని వరంగల్ గిర్మాజిపేట కూరగాయల మార్కెట్ బొడ్రాయి 12వ వార్సికోత్సవం సందర్బంగా బొడ్రాయి గ్రామదేవతలను శోభాయమానంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి గ్రామ దేవతలకు పూలమాలలు, నిమ్మకాయల దండలు వేసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు భోజనాలు వడ్డించడంతో పాటు నాయకులు, స్థానికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, మార్కెట్ చైర్మన్, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, టీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.రమేష్ బాబు, భాషపాక సదానందం, కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు జారతి శ్రీనివాస్, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్



**ధర్మసాగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామానికి నూతనంగా మంజూరయిన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద లబిధదారులకు స్థానిక సరనపంచ్ ఆకారపు అన్నమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి, వార్డు సభ్యులు యాదగిరి, లావణ్య, రమ, సురేష్, సంపత్,రజిత, రమ, కో ఆప్షన్ సభ్యులు గంగాదర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరెపల్లిలో మెగా హెల్త్ క్యాంప్



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని ఆరెపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ భూర్గుల రామారావు ఆధ్వర్యంలో గ్రామంలో రిలీఫ్ మెగా హెల్త్ మెగా క్యాంపును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డాక్టర్అబ్దుల్లా మాట్లాడుతూ ప్రజల సహాయార్థం కోసం రిలీఫ్ హాస్పటల్ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా ఈసీజీ ఎంఆర్ఐ న్యూరో సంబంధించినవి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇచ్చినట్లు డాక్టర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అబ్దుల్లా గోపి నసుర్‌తోపాటు గ్రామ సర్పంచ్ బూర్గుల రామారావు ఉపసర్పంచ్ రమా గ్రామ ప్రముఖులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

## బాధితుడు బండి కుమార్

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని జగన్నాధపుర్ గ్రామానికి చెందిన బండి కుమారస్వామిని తన కుటుంబ సభ్యులు దాడిచేసిన విషయాన్ని ఖండిస్తూ స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న విషయానికి నాపై 5గురు దాడి చేశారని అకారణంగా నన్ను కొట్టినా చేతులు కాళ్లు విరగకొట్టి నారన్నారు. అయోమయస్థితిలో నేనుండగా 108కు స్థానికులు ఫోన్‌చేసి వరంగల్ ఎంజీఎంకు తరళించి పది రోజులు ఎంజీఎంలో ఉన్నాని పరిస్థితులుగా బోగా లేనందున స్థానిక పోలీస్టేషన్లఓ ఫిర్యాదు చేసానన్నారు. వారిపై వెంటనే కేసు నమోదు రిమాండుకు తరళించాలని డిమాండ్ చేశానన్నారు. వారిపై వెంటనే కేసు నమోదు చేసి రిమాండుకు తరళించాలని బండి కుమారస్వామి కుటుంబ సబ్యులు స్థానిక పోలీస్టేషన్‌లో న్యాయం చేయాలని స్థానిక ఎస్సైని సీఐని బండి కుమారస్వామి వేడుకున్నారు. కుమాస్వామి ఓ యూట్యూబ్ ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడని ఆయన తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు 40వేల విరాళం అందించిన ఎన్ఆర్ఐ రాంరెడ్డి

**ధర్మసాగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని ముప్పారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తమ వంతు కృషి చేయాలని నారాయణగిరి వాసి ఎన్ఆర్ఐ వలపురెడ్డి రాంరెడ్డిని యువజన సంఘం నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన వలపురెడ్డి రాంరెడ్డి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ. 40వేలను విరాళంగా అందించారు ఈ సందర్బంగా యువజన సంఘం నాయకులు వల్లపురెడ్డి రాంరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మహిళలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

## బండారి కళ్యాణి మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు



**వరంగల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా మహిళ మోర్చా కార్యవర్గ సమావేశం జిల్లా బీజేపి కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు బండారి కళ్యాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లామహిళా మోర్చా ప్రభారి రత్నం సతీష్ షా, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బండారి కళ్యాణి మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం మహిళలు ఉద్యమించాలని, అందుకు సరైన వర్థిక భారతీయ జనతాపార్టీలో సాధ్యమని తెలిపారు. కుటుంబ సంరక్షణతో పాటు రాష్ట్ర దేశ రక్షణలో సైతం పాలు పంచుకోవాలని మహిళలు అన్ని రంగాల్లో తమవంతు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ జనరల్ సెక్రటరీ టి.ఉమా, సెక్రెటరీ బండి సుజాత, సెక్రెటరీ అపర్ణ, అతిక సునీత, హేమలత, ఇందిర, మండల అధ్యక్షురాలు అమల, కనకదుర్గ, డివిజన్ అధ్యక్షురాలు ఎం. దేవిక తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## క్రీస్తుజ్యోతి కళాశాల విద్యార్థినికి మెరిట్ స్కాలర్‌షిప్

*జనగామ టౌన్, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

జనగామ జిల్లాకేంద్రంలోని యశ్వంతాపూర్‌లో ఉన్న క్రీస్తుజ్యోతి కళాశాల



విద్యార్థినికి మెరిట్‌స్కాలర్ షిప్‌ను గుడాల శ్రీధర్-సుహాసిని ఎన్ఆర్ఐ దంపతుల సహకారంతో అందచేశారు. క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని శ్రావణి(ఈఈఈ)కి హాస్టల్ ఫీజు నిమిత్తం స్కాలర్‌షిప్‌ను శనివారం అందచేశారు. విద్యార్థిని శ్రావణికి సహకారం అందించిన గుడాల భూమయ్య కుమారులను, విద్యార్థినికి స్కాలర్‌షిప్ రావడానికి సహకరించిన కాసాల సంతోష్‌కుమార్‌ను కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి సరిత అభినందించారు.

## మెల్‌బోర్న్‌లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు అపూర్వ స్వాగతం

*జనగామ, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగుతున్న వినాయకచవితి వేడుకలకు



ప్రత్యేక ఆహ్వానితులుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరయ్యారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రానికి చెందిన మెల్‌బోర్న్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, పలువురు ప్రతినిధులు రఘునందన్‌రావును ఘనంగా స్వాగతించారు. అనంతరం మెల్‌బోర్న్ పార్లమెంట్ ఆవరణలో ఆయనను సత్కరించారు. ఆయన వెంట మహేష్ బాదం, రామ్ యంగల్, మారం శ్రీసాయి, శివకుమార్ ఉన్నారు.

## మండపాల్లో పూజలందుకుంటున్న గణనాథులు

*జఫర్‌గఢ్, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

మండలంలోని అన్ని గ్రామాలలో వినాయకులకు పూజలు జోరుగా కొనసాగుతున్నాయి. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వాడవాడల రంగురంగులతో వివిధ ఆకృతులలో తయారుచేసిన వినాయకులు కొలువుదీరారు. విఘ్నాలను తొలగించే విఘ్నరాజైన వినాయకుడిని భక్తులు 32రూపాలో పూజిస్తారు. మండలకేంద్రమైన ఆర్యవైశ్య సంఘం హాలులో ఆర్యవైశ్యులు గత దశాబ్ద కాలంగా వినాయక విగ్రహాన్ని క్రమం తప్పకుండా ప్రతిష్ఠిస్తూ రోజుకు రెండుపూటలా పూజలు కొనసాగిస్తున్నారు. శనివారం గణేషునికి శాఖంబరి ఉత్సవాలను నిర్వహించారు. కాగా పెద్దఎత్తున వెలసిన వినాయక మండపాలకు పూజారులు దొరకడం లేదని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలో పూజారుల కొరత స్పష్టంగా కనిపిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు,మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

*స్టేషన్‌ఘన్‌పూర్,సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అరాచక పాలనను ఎండగట్టడానికి కా ంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నేడు తలపెట్టిన ఛలోఢిల్లీ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు, కార్యకర్తలు శనివారం తరలివెళ్లారు. ఈసందర్భంగా వినోద్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేస్తూ బడా బడా కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతు నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వినోద్ కోరారు. కార్యక్రమంలో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, చిల్పూర్, రఘునాథపల్లి, లింగాలఘణపురం మండల అధ్యక్షులు గద్దమీది సురేష్, కోళ్లరవి, కొల్లూరు శివకుమార్, ఎన్ఎస్‌యుఐ జాతీయ ప్రతినిధి బోనాసి క్రాంతికుమార్, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ చేపూరి చిరంజీవి, జిల్లా నాయకులు పెర్కరవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కదారి చిన్న నగేష్, గ్రామపార్టీ అధ్యక్షులు కదారి రవి, కదారి కుమార్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రతీ సర్వేనంబర్‌లో పంటను నమోదుచేయాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

రైతులు వేసిన పంటలను సర్వేనంబర్ల ప్రకారం ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయాలని పాలకుర్తి వ్యవసాయశాఖ ఏడీఏ పరశురాం సూచించారు. శనివారం మండలంలోని గూడూరు, రాఘవాపురం, గోపాలపురం గ్రామాల్లోని రైతులు వేసిన పంటలను పరిశీలించి సర్వేనంబర్ వారిగా పంటల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వేనంబర్ల వారిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సర్వేనంబర్ల ప్రకారం పంటల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరిగినా పంటలు అమ్ముకునే క్రమంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పంటల నమోదు కార్యక్రమాన్ని వారంలోగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వం అందించే పీఎంకిసాన్ సహాయాన్ని పొందేందుకు ఈనెల 7చివరి తేదీ వరకు ఈ కేవైసీ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సంధ్య, రైతులు వడ్లకొండ ప్రతాప్, తోటకూరి శాంతమ్మ, కొన్నరాజనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన టీఆర్ఎస్ నేతలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

ఇటీవల జనగామ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కొత్తదేవేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున తెలిపారు. ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డిని మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, ప్రముఖ వ్యాపారవేత్త పజ్జూరి గోపయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అదేవిధంగా టీఆర్ఎస్ జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఏసీపీకి తిరుపతి లడ్డుప్రసాదం అందించారు. ఈసందర్భంగా నర్సింహులు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి గాను ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## గణేష్ నవరాత్రులలో భాగంగా కార్యదర్శుల సహకారంతో అన్నదానం

*లింగాలఘణపురం, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

లింగాలఘణపురం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణపతికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం కార్యదర్శుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజయ్య, డిప్యూటీ తహసీల్దార్ ఫణికిశోర్, ఇన్‌చార్జి ఎంపీడీవో సీతారాంనాయుడు, ఎంపీవో మల్లికార్జున్, సర్పంచ్ విజయకుమారస్వామి, ఎంపీటీసీ బిక్షపతి, టైపిస్టు తిరుమల్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, గువ్వల రవి, చిర్ర మధుసూదన్‌రెడ్డి, యాకన్న, కేమిడి వెంకటేశ్, ఆయా శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ యూత్ ఆత్మీయ సమ్మేళన సభనుజయప్రదం చేయండి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 3, (ప్రభాతవార్త):*

ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలో ఈనెల 11వ తేదీన నిర్వహించే నియోజకవర్గస్థాయి టీఆర్ఎస్ యూత్ ఆత్మీయ సమ్మేళన సభ జయప్రదం చేయాలని నియోజకవర్గ టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మారపల్లిప్రసాద్ కోరారు. డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ప్రసాద్ మాట్లాడుతూ సభయొక్క ముఖ్య ఉద్దేశం తెరాస ప్రభుత్వం సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకుపోవడానికి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ యువతను సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ స్థాయి ఏడు మండలాల యూత్ బాధ్యులతో, విద్యార్థి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని మండలాల నుంచి అధికసంఖ్యలో యువకులు పాల్గొనేలా మండల కమిటీలు, మండల యువనాయకులు గ్రామాలలోనియువత ఎక్కువసంఖ్యలో పాల్గొనేలా సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా యువనాయకులు అనంతపురం కమలేష్, నాయిని నరేష్, రంగుహరీష్, తాటికాయల వరుణ్, తాటికాయల చేతన్, గుండె మల్లేశ్, దైద లెనిన్, వినయ్, సంపత్, సురేందర్‌కుమార్, సుమన్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-అర్హులందరికీ ఆసరా ఫించన్లు**

**-8మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ**

**-కాల్వపల్లికీ డబుల్‌బెడ్ రూంల మంజూరికీ హామీ**



*చిట్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, సంక్షేమ పథకాల అమలులో పార్టీలకతీతంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. మండలంలో కాల్వపల్లి, గిద్దె ముత్తారం, అందుకుతండా, వెంచరామి, చైన్, నైన్ పాక గ్రామాలలో లబ్దిదారులకు మంజూరైన ఆసరా ఫించన్‌ల పత్రాలను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. అనంతరం కాల్వపల్లి సర్పంచ్ పులి సునీత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సిఎం కేసిఆర్ పోరాడి సాధించారని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు శక్తి వంచనా లేకుండా చేస్తున్నారన్నారు. అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అనేక కొత్త పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలను నిలిపి వేయకుండా అమలు చేశారని కొనియాడారు. నిధులు, నీళ్ల నియమాకాల కోసం సాగిన తెలంగాణ పోరాటం, నేడు వాటి అమలు వంద శాతం పూర్తి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల్లో సైతం కోత విధించినప్పటికీ ఏమాత్రం వెనుకంజ వేయకుండా సంక్షేమాన్ని సిఎం అమలు చేయుచున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి కాలం చెల్లిందని ఎద్దేవా చేశారు. ఎన్ని కుయుక్తులూ పన్నినా రాష్ట్రంలో తిరిగి చేపట్టేది టిఆర్ఎస్ అని జోస్యం చెప్పారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని టిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం కాల్వపల్లి గ్రామంలో హరితహారం మొక్కలను నాటారు. గ్రామస్థులను వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే గ్రామానికి డబుల్‌బెడ్ రూంలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎనిమిది మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ రామకృష్ణ, సర్పంచ్‌లు పోలవేన పోషాలు, భాస్కర్, మల్లేష్, స్వరూప, తొట్ల లక్ష్మీ ఐలయ్య, ఎంపిటీసీలు కట్టెకోళ్ల రమేష్, పప్పుల విజయలక్ష్మీ సంజీవ్, భూర్య సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలు

**-సమరశీల పోరాటాల ద్వారా మెడలు వంచుతాం**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు**



*మహముత్తారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలు పరిష్కరించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సమరశీల పోరాటాల ద్వారా మెడలు వంచుతాం అని సిపిఎం జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అన్నారు. శనివారం సిపిఎం మంథని నియోజకవర్గ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ మహముత్తారం, పలిమెల, మహదేవపూర్, మల్హర్‌రావు మరియు కాటారం మండలంలోని పోలంపల్లిలో ఘనంగా నిర్వహించారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా పార్టీ జిల్లా నాయకులు ఏ.శ్రీకాంత్ వ్యవహిరంచగా ముఖ్య అతిధిగా హాజరైన బందు సాయిలు మాట్లాడారు. ఎన్నికల ముందు బిజెపి సర్కార్‌జీరో అకౌంట్‌లో రూ.15లక్షలు వేస్తున్నామని, జీరో అకౌంట్‌లు ప్రారంభించాలని అందుకోసమే పెద్ద ఎత్తున నోట్లు రద్దు చేస్తున్నామని చెప్పినట్లు తెలిపారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు చెప్పిన బిజెపి సర్కార్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, పైగా ఆదివాసీల మీద, దళితుల మీద సామాజిక తరగతుల మీద దాడులు పెంచింది. ప్రశ్నించే గొంతుల్ని నొక్కుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిట్టనిలువున అమ్ముతుందన్నారు. కార్పోరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు వేస్తుందన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ అధికారంలోకి రాక ముందు డబుల్ బెడ్ రూంలు ఇస్తామని, మూడెకరాల భూమి ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ధరలపై పోరాడుతామని బంగారు తెలంగాణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోతే ఈనెలలో భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు 5000ల మందితో పోడు భూముల పట్టాల సాధన కోసం పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేఖ విధానాలను వెనక్కి తీసుకోకపోతే సమరశీల పోరాటాల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటామని హెచ్చరించారు. దేశ రాష్ట్ర జిల్లా రాజకీయ పరిస్థితులపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దామర కిరణ్ అవగాహన కల్పించగా మతము, మతోన్మాదం, అస్థిత్వవాదం ప్రజలపై చూపుతున్న ప్రభావం గురించి పార్టీ మరో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పోలం చిన్న రాజేందర్, మానేటి బాపు, నాగరాజు, బి బుధవారం, ఎం.భద్రయ్య, సంతోషం, పాండు సుజాత, లక్ష్మీ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



*చిట్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని జడల్‌పేట గ్రామానికి చెందిన మండల రైతు సమన్వయ కర్త నల్ల సమ్మిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన దశదినకర్మ శనివారం నిర్వహించగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీలు గొర్రె సాగర్, పలి తిరుపతి రెడ్డి, సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## అంగన్‌వాడీ హెల్పర్ కుటుంబానికి చేయూత

*కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని గంగారం సెక్టార్ పరిధిలోని మల్లారం అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న దుర్గం బూదమ్మ గత 15 రోజుల క్రితం మరణించింది. కాగా సిడిపిఓ రాధిక వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం భూపాలపల్లి డిడబ్ల్యుఓ నుండి రూ.20వేల చెక్‌ను సిడిపిఓ ఆర్.రాధిక మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ప్రకటించారు.

## అల్పహారం తయారు చేసి విఆర్ఏల నిరసన

*కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



విఆర్ఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారంతో 41వ రోజుకు చేరుకుంది. దీంతో విఆర్ఏలు అల్పహారం మిరపకాయ బజ్జీలు తయారు చేసి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా విఆర్ఏల జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్ మాట్లాడుతూ..గత 41రోజులుగా విఆర్ఏల మంతా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీలు అమలు జిఓ విడుదల చేయకపోతే అమరణ నిరాహార ధీక్ష చేపడుతామని, ప్రజా సామాజిక కుల రైతు కార్మిక ఉద్యోగ ఉపద్యోగ సంఘాల సహకారంతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా జాక్ కో-కన్వీనర్‌లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ భక్తు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, నాయకులు రాజేషం, సంపత్, వెంకటయ్య, అజయ్, వెంకటేష్, సురేష్, రాకేష్, శ్రీకళ, కళ, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఏర్పాటు

**-అధ్యక్షునిగా ఓలపు రాజబాపు**

*కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఎన్నికలను ఎన్నికల అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈఎన్నికలలో అధ్యక్షునిగా ఓలపు రాజబాబు, ఉపాధ్యక్షునిగా జియ్యారి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జోడు శ్రీనివాస్, కోశాధికారిగా సిరిసిల్ల శ్రీనివాస్, డైరెక్టర్‌లుగా నాయిని శ్రీనివాస్, జోడు సత్యనారాయణ, జోడు రాజయ్య, జియ్యారి మహేష్, అట్టెం రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాటారం ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.






## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

మొగుళ్ళపల్లి, సెప్టెంబర్3,(ప్రభాతవార్త):

కడుపు నోప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మొట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ జె.శ్రీదర్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కొప్పుల మల్లమ్మ గత 2 సం కాలంగా పలు అనారోగ్య సమస్యలతో బాదపడుతుంది. శుక్రవారం మద్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురగుల మందు తాగగా, చికిత్స నిమిత్తం యంజియంకి తరలించగా సాయంత్రం మృతిచెందిదని మృతిరాలి కుమారుడు కోప్పుల సమ్మయ్య ఇచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తేలియజేశారు.

## క్రీడా దుస్తుల అందజేత..

భూపాలపల్లి, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త



డబ్ల్యుయస్ అండ్ జిప ఆధ్వర్యంలో 2021-22లో జరిగిన వివిధ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు క్రీడా దుస్తులు మరియు బూట్లను సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, పిఎం అధ్యక్షతన ఏరియా జనరల్ మేనేజర్ బల్లారి శ్రీనివాస రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జియం(ఎడ్యూకేషన్) పద్మనాభ రెడ్డి, యస్ఓ టు జియం ఆర్. విజయ ప్రసాద్, టిబిజికెఎస్ ,ఏఐటియుసీయూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ బర్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-గోదావరిఖని ఐపిఓ మెరుగు శ్రీనివాస్**

కాటారం, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త

దీర్ఘకాలంలో డబ్బులు ఇన్వెస్ట్ చేయాలనీ భావించే వారికి చాలా స్కీమ్స్ అందుబాటులో ఉన్నట్లు పోస్టల్ శాఖ గోదావరిఖని ఐపిఓ మెరుగు శ్రీనివాస్ తెలిపారు. కాగా వాటిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ఉత్తమమైనదని అన్నారు. ఈయొక్క ఖాతాను ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు మాత్రమే తెరవడానికి వీలు ఉన్నట్లు తెలిపారు. ఇట్టి పథకానికి పదేండ్ల లోపు వయస్సు ఉన్న అమ్మాయిలు మాత్రమే అర్హులని తెలిపారు. స్కీం మెచ్యూరిటీ కాల పరిమితి 21సంవత్సరాలు అని అందులో మొదటి 15సంవత్సరములకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనిష్టంగా రూ.250 గరిష్టంగా రూ.150000 జమ చేయవచ్చునన్నారు. తదుపరి మెచ్యూరిటీ అమౌంట్ పొందుటకు వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ఇందులో ప్రస్తుతం అత్యధికంగా 7.6వాతం వడ్డీ లభిస్తుందని అన్నారు. మూడు నెలలకొక సారి కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లను సమీక్షిస్తుందని తెలిపారు. దీనిలో చేరడం వల్ల అమ్మాయిల భవిష్యత్‌కు భరోసా లభించడంతో పాటు ఒకేసారి భారీ మొత్తం పొంద వచ్చునని అన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు, వ్యాపారులకు పన్ను మినహాయింపు ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. 02.09.2022 నుండి 17.09.2022 వరకు సుకన్య ఖాతా మహోత్సవం నిర్వహిస్తున్నామని, ఇట్టి ఖాతాను ప్రతి పోస్టాఫీసులో తెరువ వచ్చని పెద్దపల్లి తపాలా శాఖ సూపరిండెంట్ జె.పండరి ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోస్టాఫీసులో సంప్రదించాలని కోరారు.




## లాభాల్లో వాటాను ప్రకటించాలి

**-కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**

**-దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలి**

**-ఏఐటియుసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్**

భూపాలపల్లి, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త




లాభాల్లో వాటాను ప్రకటించి, కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కెటికె 1,6 గేట్ మీటింగ్‌లో ఏఐటియుసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్‌లు డిమాండ్ చేశారు. శనివారం కేటికే 1,6 ఇంక్లైన్ గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతిని అందజేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్, హైమదన ఖాన్, కొమురయ్య, చిప్ప నరసయ్య, దేవా, ఓర్‌మెన్ మురళి, బ్రాంచ్ మెంబర్ చంద్రమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, ఫిట్ సెక్రటరీ పి.శీను, అసిస్టెంట్ సెక్రటరీ కృష్ణమూర్తీ, గోవర్ధన్, గణస్త్రే, శ్రీనివాస్, కొమురయ్య, బాలాజీ, నవీన్ మరియు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## యువతను చైతన్య పరుస్తూ...హక్కులపై అవగాహన కల్పిస్తూ

మొగుళ్ళపల్లి, సెప్టెంబర్3,(ప్రభాతవార్త):




వివిద శాఖల్లో జరుగుతున్న అవినీతి,అక్రమాలను బయటికి తీసేలా యువతను చైతన్య పరుస్తూ...సమాచార హక్కు చట్టం కల్పించిన హక్కులపై ప్రజలకు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక ఆద్వర్యంలో అనునిత్యం అవగాహన కల్పిస్తూన్నామని సంఘం భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.జిల్లాలోని ప్రతి మండలంలో స.హ చట్టం రక్షణ వేదిక కమిటిలు ఏర్పాటు చేసి,కమిటీల్లో పెద్ద ఎత్తున యువతను భాగాస్యాములను చేసి గ్రామ గ్రామాన స.హ చట్టం పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు.సంఘం ఆద్వర్యంలో అవినీతిని అదికారులను వేలికి తీయడమే కాకుండా,ప్రజలకు ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు,ఉత్తమ ప్రజాప్రతినిధులను గుర్తించడంతో పాటు పలు సామాజీక కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తేలిపారు.రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన వివిద భాధ్యతలను వివిద హోదాల్లో పనిచేస్తూ సంఘం ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అవశ్యకత పై ప్రజలకు వివరిస్తూ,సంస్ద సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని పేర్కోన్నారు.

## శ్యాం ప్రసాద్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

వేలేరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



సర్దార్ విడు సంస్థ అధినేత పాడ్య ప్రేమ్ సింగ్ ఆధ్వర్యంలో పాడ్య అమర్ సింగ్ అధ్యక్షతన ఇమ్మడి శ్యాం ప్రసాద్ జన్మదిన వేడుకలు కమ్మరిపేటలోని ఎంపీపీఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఇమ్మడి శ్యాం ప్రసాద్ జన్మదిన సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచిత పుసకాలు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు సర్దార్ విడు సంస్థ అధినేత పాడ్య ప్రేమ్ సింగ్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్) అనంతరం ప్రేమ్ సింగ్ మాట్లాడుతూ అందరూ చక్కగా చదువుకోవాలి, విద్యావంతులవ్వాలి, చదువు తప్ప మరి ఏది మేన కష్టాలను తీర్చదు కావున అందరూ చదివి గొప్పవాళ్లు కావాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సర్దార్ వీడు సొసైటీ ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమర్ పేట గ్రామ సర్పంచ్ జోడుమంతల రమేష్, సుధాకర్, మోతీలాల్, అంగన్వాడీ టీచర్లు జయరాజేశ్వరి, జయదీప, మమత, విజయ గ్రామ యూత్ తిరుపతి, నరేందర్, అరవింద్, వంశీ, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న టీం నిత్యావసర సరుకుల పంపిణీ

కాటారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం జిల్లా కో-కన్వీనర్ శేఖర్ నాని ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు శనివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కాటారం మండలంలోని విలాసాగర్, బూడిదపల్లి, చల్లపల్లి, గుమ్మళ్లపల్లి, గంగారం, దేవరాంపల్లి గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం ఎంపిక చేసుకున్నటువంటి కుటుంబాలకు జిల్లా కో-కన్వీనర్ శేఖర్ నాని ఆధ్వర్యంలో సుమారు 24కుటుంబాలకు సరుకులను పంపిణీ చేసి అండగా నిలిచారు. గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మేదరి(మహేంద్ర) కులస్థులు మొలంగూరి కిష్టయ్య, మొలంగూరి శంకరమ్మ, మొలంగూరి లక్ష్మ, చల్లపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు పాడి సమ్మక్కలకు సరుకులను అందజేసి భరోసా కల్పించారు. ఈసందర్భంగా సాయం పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..తీన్మార్ మల్లన్న పేదలకు చేస్తున్నటువంటి సాయంపై సంతోషం వ్యక్తం చేశారు.మల్లన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలయజేశారు. నిత్యావసర పంపిణీలో కాటారం మండల కమిటీ సభ్యులు విశ్వాస్, నరేష్, శ్రీధర్, గోపిచంద్ పాల్గొన్నారు.

## సాయిగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మమాఅన్నదాన కార్యక్రమం

ఖిలావరంగల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

కరీమాబాద్‌లోని సాయి గణపతి ఉత్సవ కమిటీ తరుపున శనివారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన వరంగల్ డీఎస్పీ కలకోట గిరికుమార్, మీల్స్ కాలనీ సీఐ ముష్క శ్రీణివాస్ గణపతి వద్ద పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారిని కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం డీఎస్పీ, సీఐలు అన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొద్దిసేపు భక్తులకు వడ్డించారు. డీఎస్పీ, సీఐ వచ్చి కార్యక్రమంలో పాలు పంచుకోవడం పట్ల కమిటీ నిర్వహకులు తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు గోనే రాంప్రసాద్, ఓగిలిశెట్టి అనిల్, పాటి నరేందర్, సుంకరి సంజీవ్, మంద రాజు, కోరే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## 2వ విడత ఆసరా ఫింఛన్లు పంపిణీ

*దంతాలపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
ఈ నెల 10న మండల కేంద్రంలో 2వ విడత ఆసరా ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు శనివారం ఎంపీడీవో గోవిందరాజు తెలిపారు. ఈ ఆసరా ఫించన్ల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాజరవుతున్నందున పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, హాజరు కావాఉలని అలాగే మొదటి విడతలో ఆసరా ఫించన్లు అందని లబ్ధిదారులకు 2వ విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 2,3,4, డిఎస్సీ, గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన నిరుద్యోగుల యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి స్టడీ సర్కిల్ ఇన్చార్జి డైరెక్టర్ డా॥ సూత్రాపు అనిల్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 9 లోగా ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని, 10 నుండి తరగతులు ప్రారంభమవుతాయని, పూర్తి సమాచారం కోసం 040-27077929 ద్వారా సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కర్ణాకర్**

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
వివిధ విద్యా సంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని



మండలంలోని ఉగ్గంపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కర్ణాకర్ అన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముందస్తు జాగ్రత్తగా పరీక్షలు చేసుకోవడం జరిగిందని, విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు నర్సు భాయి, వనిత, కస్తూర్బా ఏఎన్ఎం వనిత, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
ఇటీవల ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉచిత దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహ్మాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నో విధాల సదుపాయాలు సమకూరుస్తున్నామని, విద్యార్థులు ప్రభుత ్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంపటి విజయ్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, పుష్పలీల, విద్యార్థులు, పాల్గొన్నారు.



## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**- పట్టణ సిఐ సతీష్ కుమార్**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
ఎంతోమంది అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న క్రమంలో మానవత్వంతో ఆలోచన చేసి సాటి మనిషికి సాయం చేయాలనే ఆలోచన



రావాలని రక్తదానం చేయటం వలన మరొకరికి ప్రాణం కాపాడవచ్చని పట్టణ సిఐ సతీష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో వేలు ్ల సత్యంనగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించి ఓ చిన్నారిని ఆదుకోవడం జరిగింద.ఇ ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి డబ్బా యక్షిత కోసం రక్తదాన శిభిరం ఏర్పాటుచేయడం సంతోషదాయకమని, ఇందులో 50 మంది యువకులు పాల్గొని రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ యూత్ పట్టణాధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ నిర్మాణంతో పాటు



రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ముఇన్సపల్ పరిధిలో తొర్రూరు మెయిన్ రోడ్డు నుండి మెడికల్ కాలేజీ వరకు 100 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, మార్నేని రఘు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
ప్రభుత్వాసుపత్రిలో గత కొన్ని సం॥లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందుల వేతనాలు నాలుగు నెలల నుండి చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు పెరిగిన వేతనాలను అమలుచేసి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, దేవేందర్, శేఖర్, బాబా, భరత్, రమ, బుజ్జి, సరిత, లక్ష్మి, తదితరులు ఉన్నారు.






## సంక్షేమ పథకాలు అందించడమే టీఆర్ఎస్ లక్ష్యం

**- ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

*కురవి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడమే టీఆర్ఎస్ లక్ష ్యమని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



అన్నారు. శనివారం మండలంలోని తాళ్లసంకీస, సీరోలు గ్రామాలలో ప్రభుత్వం అందించే ఆసరా ఫించన్ల పథకాన్ని లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డోర్నకల్ నియోజక వర్గంలో 9వేల మందికి ఆసరా ఫించన్లు అందచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అందచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో సరస్వతి, ఎంపీవో పద్మ, తహశీల్దార్ ఇమ్మాన్యుయల్, తోట లాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆసరా ఫింఛన్లు

**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
57 సం॥లు నిండిన వారందరికీ ఆసరా ఫించన్లు మంజూరు చేసిన ఘనత కేసీఆర్‌దేనని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు



అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు అధ్యక్షతన మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలకు ఈ నెల 6,7 తేదీలలో పంపిణీ చేయనున్న ఆసరా ఫించన్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 57 సం॥లు నిండిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.2,016/- ఆసరా ఫించన్లు అందించనున్నట్లు ఆయన తెలిపారు. డోర్నకల్ నియోజక వర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌తో మాత్రమే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజక వర్గంలోని గ్రామంలోని 90 శాతం అంతర్గత సిసి రోడ్లు పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపి గాదె అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపి వెంకన్న, మండల టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, 44 గ్రామ పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## కంచర్లగూడెం సర్పంచ్‌కు మాతృవియోగం

*కురవి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*
మండలంలోని కంచర్లగూడెం సర్పంచ్ బానోత్ బుజ్జి మాతృమూర్తి ధారావత్ వాలి (80) శనివారం మృతిచెందారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి అనిల్ రెడ్డి, బద్రు నాయక్, గుండ్రాతిమడుగు సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, వీరన్న, శ్రీను, పలువురు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల అసెంబ్లీ ముట్టడి ఖాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

గత 41రోజులుగా తాము చేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని, ఇకనైనా స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వీఆర్‌ఏ జేఏసీ జిల్లా చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ డిమాండ్‌చేశారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సమ్మె శిబిరాన్ని సందర్శించిన జనగామ జిల్లాజేఏసీ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వీఆర్‌ఏలు పేస్కేల్ జీవో విడుదల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పేస్కేల్ జీవో త్వరగా విడుదల చేయాలని లేనిపక్షంలో రోజురోజుకు సమ్మెను ఉధృతం చేస్తామని, ఎమ్మెల్యేలు, మంత్రుల ఇండ్లను, అదేవిధంగా సీసీఎల్ కార్యాలయం,ప్రగతిభవన్, సెక్రటేరియట్‌లతో అసెంబ్లీ ముట్టడికి రాష్ట్రంలోని వీర్ఏలు అందరు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యమై పోతుందని, గ్రామస్థాయిలో ప్రాథమిక విచారణ సరిగా జరగడంలేదన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన పేస్కేల్ జీవోను త్వరగా విడుదల చేసి రాష్ట్రంలో ఉన్న 23వేల మంది వీఆర్‌ఏల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెలిశాల రాము, కోశాధికారి శివ, రమ్యజ్యోతి, సరోజన, నాగరాజ్, అశోక్‌కుమార్, పోతరాజు, వెంకట్రాజం, కనకయ్య, యాదేశ్ పాల్గొన్నారు.




# గొర్రెల బదులు నగదు బదిలీచేయాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

గొర్రెల పంపిణీ పథకంలో వచ్చిన అవినీతి అనుభవాలతో ఇప్పుడు చేపట్టిన గొర్రెల పంపిణీలో అవకతవకలు, అవినీతి జరగకుండా నగదు బదిలీ చేసేలా జిల్లా జడ్పి సమావేశంలో తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ఆయన కార్యాలయంలో జీఎంపీఎస్ సంఘం నాయకత్వంలో వినతిపత్రం అందచేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా యంపీఎస్ మండల అధ్యక్షులు మేకల మల్లేశం, మండల కార్యదర్శి మాదరబోయిన కరుణాకర్ మాట్లాడుతూ రైతుబంధు, దళితబంధు మాదిరిగా గొల్లకురుమలకు నగదు బదిలీచేసి అవినీతికి తావులేకుండా పథకం ఉద్దేశం నెరవేరేలా గొల్లకురుమల కుటుంబాలకు లబ్ధి చేకూరేలా సీఎంను కోరాలని విన్నవివంచడం జరిగిందని తెలిపారు. బి లిస్టు లబ్ధిదారులకు తమవాటా చెల్లించిన రోజునే ప్రభుత్వం సబ్సిడీ డబ్బులు అకౌంట్‌లో జమచేసేలా విధివిధానాలు రూపొందించాలన్నారు. నిర్దిష్టంగా సమయం ప్రకటించి లబ్ధిదారుల వాటా, ప్రభుత్వం వాటా ఒకేరోజు అందేలా చేయాలని కోరారు. ప్రభుత్వం పథకం ఉద్దేశం పక్కదారి పట్టకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, ఉల్లిరంజిత్, రాజు, రవి పాల్గొన్నారు.



# వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షులుగా ముసిపట్ల నరేష్

**రఘునాథపల్లి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ తెలంగాణపార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులుగా గోవర్ధనగిరి గ్రామానికిచెందిన ముసిపట్ల నరేష్ నియామకం అయ్యారు. ఈసందర్భంగా ముసిపట్ల నరేష్ మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసినసేవలను కొనియాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. వైఎస్ఆర్‌టీపీ పార్టీని మండలంలోని అన్ని గ్రామాల్లో బలోపేతం చేస్తామని అన్నారు. తన నియామకానికి సహకరించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జనగామ జిల్లాస్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సంగాల యిర్మియా, జనగామ జిల్లా అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి, జిల్లా యువజన అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, జిల్లా ఐటీ వింగ్ మేడ ప్రశాంత్, బీసీసెల్ అధ్యక్షులు పొన్నబోయిన రాజ్‌కుమార్, మండల నాయకులు నవీన్, సత్తయ్య, చారి, వైఎస్ఆర్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కీ.శే.పేరం రాజలింగయ్య జన్మదినం సందర్భంగా అన్నదానం

**కొడకండ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలో కీ.శే. పేరం రాజలింగయ్య వ

రాజీ మండల అధ్యక్షుడు జన్మదినం సందర్భంగా వారి కుమారుడు పేరం రాము (కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్) ప్రాథమిక పాఠశాల ఎస్సీకాలనీ విద్యా ర్థులకు చక్కటి అతిథి భోజనాలు పెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం వారి పెరుగుదలకు చాలా ఉపయోగకరం అని, అన్నదాత పేరం రాముకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందెయాకయ్య, సర్పంచ్ పసు నూరి మధుసూదన్, ఉపసర్పంచ్ రమేష్, వార్డుసభ్యులు అందె ఎలేంద్ర, మహ్మద్ షన్నా, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, జక్కుల విజయమ్మ ,శ్రావణ్, వెంకటనారాయణ, కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అందె



# తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జువారి రమేష్

**జఫర్‌గడ్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

జఫర్‌గడ్ మండలంలోని అవుసలతండాకు చెందిన జువారి రమేష్ ఈనెల 1వ తేదీన హైదరాబాద్ నారాయణరెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ గిరిజన సమాఖ్య రెండవ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. 2003సంవత్సరం నుంచి వామపక్ష విద్యార్థి సంఘం నుంచి నేటి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూ గిరిజనుల హక్కులకోసం కృషిచేస్తూ ప్రజాపోరాటాలు చేస్తున్న తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతినిధులకు తోటి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# నిందితులపై కేసు నమోదు

## పశువులను గోశాలకు తరలింపు

**పెద్దవంగర,సెప్టెంబర్ 03,ప్రభతవార్త**

పశువుల అక్రమ రవాణాను అడ్డుకుని గోశాలకు తరలించినట్లు స్థానిక ఏఎస్సై కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. ....శ్రీకాకుళం నుండిహైదారాబాద్‌కు ప్రత్యేక వాహనంలో అక్రమంగా పశువులను తరలిస్తున్నారు. తరలిస్తున్న డిసిఎం వాహనం నాంచారిమడూరు మీదుగా అవుతాపురం గ్రామంలో నుండి వెళ్తుండగా గతవారం రోజుల కిందట కురిసిన వర్షానికి తెగిన కల్వర్టులో దిగబడింది. దీనితో వాహనం బయటికి రాక వాహనం అక్కడే అగిపోవడంతో స్థానికుల సమచారం మేరకు పట్టుకున్నామన్నారు. డిసిఎంలో 35 పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, వాహనంతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, గోవులను మహేశ్వరీ గోశాలకు తరలించినట్లు తెలిపారు. కాగ వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# తొర్రూరు వార్త

# విఘ్నేశ్వర వైన్సు సీజ్ : ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి

**నెల్లికుదురు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విఘ్నేశ్వర వైన్సు షాపును సీజ్ చేసినట్లు తొర్రూరు ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. ..విఘ్నేశ్వర వైన్సు షాపులో వినియోగదారులకు విక్రయించాల్సిన మద్యంను ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పి ధరకంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదు అందిన క్రమంలో సంబంధిత విఘ్నేశ్వర వైన్సులో తనిఖీ చేపట్టగా అధిక ధరకు విక్రయిస్తున్నారనేది నిజం కావడంతో విఘ్నేశ్వర వైన్సును శనివారం సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైన ప్రభుత్వం నిర్దేశించిన ధరకు కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.




# 57ఏండ్లకే ఆసరా పెన్షన్లు

**పెద్దవంగర,సెప్టెంబర్ 03,ప్రభాతవార్త**

57 ఏండ్లకే ఆసరా పెన్షన్లను అందిముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం 57 ఏండ్లకే ఆసరా పెన్షన్లను అందిస్తున్న ఘనత తెరాస ప్రభుత్వానికే దక్కుతుందని ఎంపిపి ఈదురు రాజేశ్వరీ,జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయి అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు చిట్యాల, బావోజీతండా, ఎల్‌బి తండా, బిసి తండా, చిన్నవంగర గ్రామాల లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లు కార్డులను ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్,ఎంపిటిసిలతో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల ప్రధాన కార్యదర్శి సంజయ్, సర్పంచ్‌లు లక్ష్మీరామచంద్రయ్య శర్మ,రావుల శ్రీనివాస్ రెడ్డి,జమునగోపాల్ నాయక్,తారపూల్‌సింగ్ నాయక్,పద్మదేదేందర్ నాయక్,జలగం లక్ష్మీ,ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్ నాయకులు సోమనర్సింహరెడ్డి,శ్రీరాం సుధీర్‌బాబు,బోనగిరి లింగమూర్తి,ఉపేందర్ రెడ్డి,జలగం శేఖర్,నాగేష్, ఏపియం నరేందర్,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.






## పోడు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి శివారులో పత్తి నష్టపోయిన పోడు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, భాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. బొల్లెపెల్లి శివారులో పోడు రైతులు సాగు చేసుకుంటున్న పత్తి పంటపై మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు పురుగుమందు పిచికారి చేసి ధ్వంసం చేసిన విశయం తెలిసిందే. కాగా అటవీశాఖ వారే ఈ చర్యకు పాల్పడ్డారని భాధిత రైతులు ఆరోపిసూ్తు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసిన విశయం తెలిసిందే. ఈమేరకు శనివారం న్యూడెమోక్రసీ నాయకులు పత్తి క్షేత్రాలను సందర్శించి భాధిత రైతులతో మాట్లాడారు. అటవీఅధికారులే తమ పత్తి పంటను ధ్వంసం చేసినట్లు వారు చెపుతున్న క్రమంలో భాధ్యులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టపరిహారం ఇపి ్పంచాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీ మండలాల్లో పోడు రైతులపై అటవీ అధికారుల దాడులు, దాష్టికాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు రైతులకు హకు ్క పత్రాలు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. పోడు భూములపై అటవీశాఖ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎన్డీ నాయకులు రణధీర్, లింగన ్న, అచ్చన్న, వెంకన్న, పిడిఎస్‌యు జిలా ్ల అధ్యక్షుడు శ్రీశైలం, నర్స య్య పాల్గొన్నారు.




## ఢిల్లీలో గూడూరు సాహిత్య గుబాళింపు

### గిరిజన బిడ్డ రచనల ఆవిష్కరణ

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఓ విశ్వవిద్యాలయం వేదికగా ఇక్కడి గిరిజనబిడ్డ చేసిన సాహిత్య రచనలు పుస్తక రూపంలో వెలుగు చూసాయి. అదికూడా తాను ముందుగా తెలుగులో రచించిన సాహిత్యాన్ని హిందీ భాషలోకి అనువదించి ముద్రించిన పుస్తకాలను విశ్వవిద్యాలయ పెద్దలు తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలుగు రా ష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతం నుండి ఉన్నత విదా ్యవంతుడుగా ఎదుగుతున్న గిరిజన బిడ్డ దేశ రాజధానిలో తన రచనల గుబాళింపుతో ప్రత్యేకతను చాటుకున్నాడు. మండలంలోని సీతానాగారం శివారు ఆదివారంపేట తండాకు చెందిన గుగులోతు కృష్ణబాబు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లి నూ ్యఢిల్లీలోని శారద విశ్వవిద్యాలయంలో ఎంబిఎ (హెల్త్ అడ్మినిస్ట్రేషన్) పూర్తి చేసి ప్రస్తుతం అక్కడే జెఎన్‌యులో ఎంఫిల్ చేస్తున్నాడు. కాగా అదే విశ్వవిద్యాలయం కేంద్రంగా జాతీయవాద, అ ంబేడ్కర్‌వాద కార్యక్రమాన్ని నిర్వహిస్తునా ్నడు. ఈ ఉద్యమంలో భాగంగా తాను తొలుత తెలుగులో రచించిన జైభీం-వందేమాతరం రచనలను హిందిలోకి అనువదించి ముద్రించిన పుస్తకాలను ఢిల్లీలోని శారద విద్యాలయంలోని ధన్వంతరి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అయితే తాను పాఠశాలవిద్యను అభ్యసించిన విద్యాసంస్థకు చెందిన కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ సమక్షంలో పుస్తకావిష్కరణ జరిపించి కృష్ణబాబు తన గురుభక్తిని చాటుకున్నాడు. జైభీం, వందేమాతరం ప్రధానాంశాలుగా దేశ వ్యాప్త ఉద్యమ నిర్మాణానికి నడుం బిగిస్తున్నట్లు ఆయన తన మనసులోని మాటను వెల్లడించారు. ఆల్ ది బెస్ట్



## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండల పరిషత్ కార్యాలయంలో పేరుకొని పోతున్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హ్యూమన్‌రైట్ ్స మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్థన్ డిమాండ్ చేసారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై నెల రోజులుగా పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్నాయని, అధికారులు వాటిపై స్పందించి పరిష్కారం దిశగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఎంపిడిఓకు మెమోరాండం అందజేసినట్లు తెలిపారు. మండలంలో ఇంకుడుగుంతల నిర్మాణాలు పూర్తి చేసిన కాంట్రాక్టర్‌కు పారద ర్శకంగా న్యాయం చేయాలన్నారు. కార్యాలయానికి చెందిన ఓ కంప్యూటర్ ఆపరేటర్ కాంట్రాక్టర్ల నుండి డబ్బులు ఆశిస్తున్నదని, దీనికి సంబంధించిన ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయన్నారు. ఈ వ ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు ప్రోగ్రాం అధికారిని నియమించి ఉపాధి పనులు వేగవంతం చేయాలన్నారు. భవానిగడ్డ తండాకు చెందిన ఉపాధి కూలీ యాకయ్య కుటుంబానికి ఎక్ ్స గ్రేషియాను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలని, ఇంకుడు గుంతల పరిశీలను ప్రత్యేక సామాజిక తనిఖీ బృందాన్ని కేటాయంచి వాస్తవాలు బయటె ెట్టాలన్నారు. హ్యూమన్‌రైట్స్ నాయకులను కొంతమంది తమ స్వార్థం కోసం వ్యక్తిగత ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కొనకటి మహేందర్‌రెడ్డి, వనం



## విఘ్నేశ్వర నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*కొత్తగూడ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

విఘ్నేశ్వర నవరాత్రి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని అందుకు మండల ప్రజలందరు సహాకరించాలని ఎస్సై నగేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 5 గంటల లోపు నిమజ్జన ఊరేగింపు డప్పుచప్పుళ్లతో సంబరంగా ఉత్సా హంగా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని,ఎలాంటి ఆటంకాలు రాకుండా చూసుకోవాలనే మా ఉద్దేశం కల్చరల్ ప్రోగ్రాములు పెట్టదలిచిన వారు ముందు రోజు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు.నిమజ్జన సమయంలో డీజేలు పెట్టినవారిపై డీజే యజమానిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.వినాయక మండపాల నిర్వహకులు ప్రతి ఒక్కరు మా పరిమిషన్ తీసుకోవాలని,ప్రతి మండపంవద్ద ఒక మౌత్ మాత్రమే ఉండాలని అన్నారు.అనుమతి లేని విగ్రహాలను ఐదురోజుల్లో లేదా 9వ రోజు ఉదయం 11 గంటలవరకు నిమజ్జనం పూర్తిచేయాలని తెలిపారు.అగ్ని ప్రమాధాలు సంభవించకుండా వినాయక మండపాల వద్ద ఒక డ్రంబులో ఇసుక,ఒక డ్రంబులో నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు.నిమజ్జనం రోజున చెరువుల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు.మండపాలవద్ద ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు నిరంతరం పర్యావేక్షించాలన్నారు.ఏమైన సంఘటనలు జరిగితే కమిటీ సభ్యులదే పూర్తి భాద్యతని నిబంధనలు ఎవరైన అతిక్రమి ంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై శోభారాణి పోలీస్ సిబ్బంది లక్ష్మినర్సు, గణపతి,రమేష్,ప్రభాకర్ పాల్గొన్నారు.



## డిసిసి బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంత రైతులు డిసిసి బ్యాంకు సేవలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి కోరారు. డిసిసిబి



గూడూరు బ్రాంచి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిపాజిట్లపై అత్యధిక వడ్డి ఇస్తూ రుణాలపై అత్యల్ప వడ్డీ తీసుకునే సౌకరా ్యన్ని డిసిసిబి అందిసు ్తన్నదన్నారు. డిసిసిబి రైతులకు అందిస్తున్న సేవలకు గాను జాతీయ అవార్డు కూడా లభించిందన్నారు. నోడల్ అధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ గూడూరు డిసిసిబి రూ.40 కోట్ల అవుట్‌స్టాండింగ్ కలిగి ఉందన్నారు. బ్యాంకు ఖాతా దారులకు, రైతులు, మహిళా సంఘాలకు ఈ బ్యాంకు ద్వారా సేవలందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ చైతన్య, సూపర్‌వైజర్ సుధాకరచారి, డైరెక్టర్లు యాకుబ్‌పాషా, యాకయ్య, పిఎసిఎస్ ఇంచార్జి ఇఓ సిహెచ్ రాజేష్, బ్యాంకు, పాల్గొన్నారు.

## పిసిసి ఛీఫ్‌ను కలిసిన బుడిగె

*గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

గూడూరు మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ శనివారం పిసిసి అధ్యక్షులు రేవంతర్‌రెడ్డిని కలిసారు. మునుగోడులో కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటు చేసిన ప్రెస్ కాన్ఫరెన్సుకు వెళుతున్న పిసిసి ఛీఫ్‌ను హైదరాబాద్ అంబర్‌పేట టోల్‌ప్లాజా వద్ద కలిసి ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ విజయపథంలో నడుస్తుందని, మహబూబాబాద్ నియోజకవర్గంలో ఈసారి కాంగ్రెస్‌దే విజయమని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను చురుకుగా చేపట్టి ఇక్కడి నాయకులు తమ సత్తా చాటుకున్నారన్నారు. పాదయాత్రల ద్వారా తమ నిరసన గళాన్ని వినిపించడంలో కృతకృత్యులయ్యారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో తమ పార్టీ ముందంజలో ఉందని సతీష్‌గౌడ్ అన్నారు.



## అన్నిదానంలోకెల్ల అన్నదానం గొప్పది

*కొత్తగూడ సెప్టెంబంర్ 3 ప్రభాతవార్త*

అన్నిదానంలో కెల్ల అన్నదానం గొప్పదంటు జెఎల్‌ఎన్‌వైసి యూత్‌క్లబ్ కొత్తగూడ మాజి సభ్యులు మరియు మిత్రులు శినివారం మండలకేంద్రంలోని జెఎల్‌ఎన్‌వైసి ఆద్వర్యంలో వినాయక నవరాత్రిఉత్స వాల్లో భాగంగా మాజి మిత్రులు ఠాగూరు సురేష్,కనుకుంట్ల రఘు,ఇర్ప సుధాకర్,వెల్ధండి శ్రీనివాస్,మల్లెల యుగేందర్,మైదం సుధాకర్,బి వెంకటేశ్వర్లు,సల్లూరి రాము,సల్లూరి సారంగపాణి,దోనాల లక్ష్మినారాయణ,ఠాగూర్ రాజేష్‌లు సుమారు 500 మందికి అన్నదానం చేశారు.వీరికి స్థానిక సర్పంచ్ మల్లెల రణధీర్‌లతో పాటు యూత్‌క్లబ్ సభ్యులు,కొత్తగూడ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# 5న రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచెరువులలో చేపపిల్లల విడుదల చేస్తాం

**వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**






**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలో 26వేల చెరువులను జియోట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యశాఖ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టిందని,వాటిపై మత్స్యశాఖ అధికారులు మత్స్యకార సొసైటీలు అవగాహన పొందాలన్నారు. ఈనెల 5వ తేదీన జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో ఒక చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టాలని ఆయా నియోజకవర్గంలోని జడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలను పాల్గొనేలా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటనలు విఐపీ కార్యక్రమాలు అదేరోజు ఉన్నప్పుడు తాత్కాలికంగా చేపపిల్లలను ఒక చెరువులో విడుదల చేస్తూ మరొకరోజు చేపపిల్లల విడుదల కారయక్రమాన్ని భారీగా చేపట్టాలన్నారు. జనగామ జిల్లాఓని స్టేషన్‌ఘన్‌పూర్ చెరువులో చేపపిల్లల విడుదల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొంటున్నందున స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని పూర్తి విజయవంతం చేయాలన్నారు. చేపపిల్లల దిగుమతిలో చేప పిల్లల సంఖ్య, వాటిధర, సైజువంటి వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని, అనుకున్న విధంగా నాణ్యతలేని చేపపిల్లలను సరఫరా చేస్తే అట్టి వాహనాలను తిప్పి పంపించాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**

గణేష నిమజ్జనానికి భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. శనివారం మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్యతో కలిసి పద్మక్షమ్మ గుట్ట, సిద్దేశ్వర గుండం, బందం చెరువు, బీమారం చెరువు, హసన్‌పర్తి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష నిమజ్జన శోభయాత్ర ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతమైన వాతావరణంలో జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 12 చెరువులలో నిమజ్జనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిమజ్జనంలో 16 క్రేన్‌లు, 108 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 95 మంది గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు శోభయాత్ర, నిమజ్జనం విషయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ అధికారుల, రెవిన్యూ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయం తీసుకుంటూ తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ సరఫరా కార్యక్రమం పూర్తయ్యేంత వరకు నిరంతరాయంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. నిమజ్జనం జరిగే చెరువులలో ప్రత్యేక అధికారులను నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, ఎంఆర్వో రాజకుమార్, పోలీస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి సారించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా స్వయం సహాయక సంఘాలు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, ఎన్నికల అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటు నమోదుతో పాటు ఇంకనూ ఆధార్ అనుసంధానం చేసుకోని వారందరూ తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలన్నారు. గ్రామాల వారీగా జనన, మరణ రిజిస్ట్రేషన్ క్రమం తప్పకుండా నిర వ్రహించాలని ఎంపీడీవోలు, ఎంపీవోలు శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు సూర్యనారాయణ, సనా ్యసయ్య, ఆర్డీవోలు రమేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడి

### పత్తిలో అంతర్ పంటల సాగుతో మేలైన పంటలు

**దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

పత్తిలో అంతర్ పంటల సాగుతో అధిక దిగుబడులు వస్తాయని ఇటియోపియా దేశం శాస్త్రవేత్త అటాలో అన్నారు.మండలంలోని తొగర్రాయి రైతు చంద్రు పత్తిపంటలో బెటర్ కాటన్ ఇన్‌స్పేటివ్ సంస్థ ప్రతినిధులు సమ్మక్క,రైతు ఉత్పత్తి కేంద్రం ములుగు ప్రపంచ వన్య ప్రాణి సంరక్షణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పత్తి పంటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తిలో పురుగుల రక్షణ కోస లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలన్నారు. అంతర్ పంటగా మూడు సాళ్లకు ఒక్క మొక్కజొన్న సాలు వేసుకోవాలన్నారు బార్డర్ క్రాఫ్‌గా కంది పంటను కూడా వేసుకోవాలన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలన్నారు. పురుగు మందులు తగ్గించి సుస్థిర వ్యవసాయం సాగు చేస్తే నాణ్యమైనపంటలు వస్తాయన్నారు. లద్దె పురుగులను తగ్గించేవిధంగా లింగాకర్షణ బుట్టలు పత్తిలో పెట్టుకోవాలన్నారు. పత్తి చుట్టుమొక్కజొన్న తప్పకుండా రైతులు వేసుకోవాలన్నారు. మిత్ర పురుగులు శత్ర పురుగుల కోసం పసుపు తెలుపు పల్లాలు పత్తి పంట వేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు ధరిచేరవన్నారు. అనంతరం పత్తి పంటలో రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సలీనా పల్లవి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, బిఎన్.చారి, రాము, ఆరోగ్య రాజ్‌డేవిడ్, రైతులు పాల్గొన్నారు.






## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**మహబూబాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**

నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ కార్యాలయ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కార్యాలయ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పూర్తిస్థాయి సమయం కేటాయించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సూర్యనారాయణ, తనేశ్వర్, వెంకట్ రెడ్డి, డా॥ సుధాకర్, తదితరులు ఉన్నారు.

## రిజర్వాయర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్



**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో రేపు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్‌లచే రిజర్వాయర్‌లో చేపపిల్లల విడుదల అదేవిధంగా పల్లగుట్టక్రాస్ వద్ద చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడును. ఈ మేరకు శనివారం జనగామ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ రిజర్వాయర్‌ను పల్లగుట్టక్రాస్ వద్దచేపల మార్కెట్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా సోమవారం జరిగే కార్యక్రమాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీపీవో రంగాచారి, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్, ఫిషరీస్ ఏడీ, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గోనెల రాజయ్య, మునిగెల రాజు,గోనెల అనిల్, యాదగిరి పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ముగిసిన శిక్షణ

**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

ప్రశాంతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. డీఆర్‌డిఎలో పనిచేస్తున్న సిసిలు,వివోఏలు, గ్రామైఖ్యసంఘాల సభ్యులకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో మొదటి రోజు ఫెసిలిటేషన్ అంటే, ఇన్‌పుట్, ఔట్‌పుట్ ప్రాసెసింగ్, సమయ పాలన, విషయ పరిజ్ఞానం పై శిక్షణ ఇవ్వగా రెండో రోజు కమ్యూనికేషన్, లీడర్‌షిప్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో అదనపు డీఆర్‌డీవో ఏపిడి శ్రీనివాస్, ఐబి డిపిఎం దయాకర్, స్థానిక ఏపిఎం మహేందర్, సంపత్, ఎంఎస్‌ఇసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

